మండల కేంద్రంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

జన్నారం,అక్టోబర్ 30(వుదయం విలేఖరి) జన్నారం మండలంలో శుక్రవారం రోజున మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి నిర్మాణంలో ఉన్న ప్రహరీ గోడ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు, సంఖ్య, సౌకర్యాలు, భోజన మెనూ అమలును పరిశీలించి, నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న అదనపు గదుల పనులను పరిశీలించారు. పనులు పూర్తి దశలో ఉన్నందున మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న భోజనశాల పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలు, చికిత్స, ఆసుపత్రి నిర్వహణను పరిశీలించారు. జిల్లాలో డెంగ్యూ కేసులు నమోదైన గ్రామాల వివరాలు సేకరించి, ఆ ప్రాంతాల్లో నీటి నమూనాలను పరీక్షించాలని వైద్యాధికారులను ఆదేశించారు. దోమల వృద్ధికి కారణమయ్యే నీటి నిల్వలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని, పీహెచ్‌సీలలో వారానికి,నెలకు ఒకసారి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసీల్దార్ జి. బక్కయ్య, ఎంపీడీవో ఉమర్ షరీఫ్ లతో కలిసి భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, పెండింగ్ రెవెన్యూ సమస్యలపై ఆరా తీశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, వివిధ దశల్లో ఉన్న ఇళ్ల వివరాలు, పారిశుధ్య కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇళ్లు నిర్మించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బక్కయ్య, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఉమాశ్రీ, కస్తూరిబా స్పెషల్ ఆఫీసర్ ఎం.శ్రీవాణి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు అండగా గల్ఫ్ కార్మికులు

జన్నారం,అక్టోబర్ 30 (వుదయం విలేఖరి)జన్నారం మండలం రాంపూర్ గ్రామానికి చెందిన ఓరగంటి లింగయ్య మూడేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, ఇటీవల ఆయన భార్య దివ్య కూడా అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో వారి ఇద్దరు కుమార్తెలు అమూల్య (11), స్పందన (9) అనాథలుగా మిగిలారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాంపూర్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు, గల్ఫ్ లో ఉన్న కార్మికుల సహకారంతో రూ. 93,200 సేకరించి ఇద్దరు చిన్నారుల పేరు మీద బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేశారు. ఈ సహాయంతో పిల్లలు చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని సంక్షేమ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కల్లెడ భూమయ్య కోరారు. రాష్ట్ర కన్వీనర్ సుదర్శన్, గ్రామ అధ్యక్షులు లింగాల వెంకటేష్ మాట్లాడుతూ గల్ఫ్ కార్మికులకు, గ్రామ ప్రజలకు తమ వంతు సహాయం చేస్తామని తెలిపారు. ఈ సాయానికి పరోక్షంగా సహకరించిన ఓరగంటి వెంకటేష్, సంతపురి రమేష్, కల్లెడ లచ్చయ్య, పందిరి రాజేష్, కొండ్ర నారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ నూతి రామయ్య, మాజీ సర్పంచ్ అలుగునూరి పద్మారావు మాట్లాడుతూ గల్ఫ్ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంతపురి రాజేష్, రేషవేని లచ్చన్న, చిరంజీవి వెంకటేష్, అరుణ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి, నేల ఆరోగ్యం కాపాడుకోవాలి: ఏఓ వీరన్న

జన్నారం,అక్టోబర్ 30 (వుదయం విలేఖరి) జన్నారం మండలం కొత్తపేట గ్రామ పంచాయతీలో ఖేత్ బచావో అభియాన్ (నేల సంరక్షణ కార్యక్రమం) శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీరన్న మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగు మందులు అధికంగా వాడటం వల్ల నేలలోని సేంద్రియ పదార్థాలు, మొక్కలకు పోషకాలందించే సూక్ష్మజీవులు నశించే ప్రమాదం ఉందని తెలిపారు. యూరియా, కాంప్లెక్స్ ఎరువులు మోతాదుకు మించి వాడటం వల్ల నేల సారం తగ్గుతుందన్నారు. నేల ఆరోగ్యం, భూసారం కాపాడుకోవడానికి పశువుల ఎరువులు వాడాలని, పంట అవశేషాలను కాల్చకుండా భూమిలోనే కుళ్లేలా చేసి సేంద్రియ పదార్థం పెంపొందించాలని సూచించారు. ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని, రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటలైన మొక్కజొన్న, జొన్న, పెసర, మినుములు, నువ్వులు వంటి పంటలు సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బాధావత్ అఖిల్, సర్పంచ్ పవార్ దినేష్ నాయక్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

యువత మత్తుకు బానిసలు కావొద్దు- డాక్టర్ కె వంశీకృష్ణ

దండేపల్లి: అక్టోబర్ 30 (వుదయం విలేఖరి)

యువతను పొగాకు మహమ్మారి బారి నుండి రక్షించడమే లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం తాళ్లపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'టొబాకో ఫ్రీ ఇన్స్టిట్యూషన్' – 'టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్' కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తాళ్లపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గ్రాంజ) వైద్యులు డాక్టర్ కె. వంశీకృష్ణ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పొగాకు మరియు సిగరెట్లు,గుట్కా వంటి పదార్థాల వినియోగం వల్ల కలిగే తీవ్ర దుష్పరిమాణాలు, ప్రాణాంతక వ్యాధుల గురించి వివరించారు. చిన్న వయసులోనే విద్యార్థులు ఇలాంటి చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తును పాడు చేసుకోవద్దని హితవు పలికారు. పాఠశాలను పూర్తిస్థాయిలో 'టొబాకో ఫ్రీ ఇన్స్టిట్యూషన్' (పొగాకు రహిత సంస్థ)గా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు రత్నం తులసిపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది,వైద్య సిబ్బంది లక్ష్మీనారాయణ, మార్త,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సు ద్వారా పాఠశాల విద్యార్థులు తాము ఎప్పుడూ పొగాకు జోలికి వెళ్లమని, సమాజంలోనూ దీనిపై అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణను కరువు పీడిత రాష్ట్రంగా గుర్తించాలి

రూ. 20 వేల కోట్ల ప్రత్యేక కరువు సహాయ ప్యాకేజీ ప్రకటించాలి: చా×ణ్మా రాష్ట్ర కమిటీ సభ్యుడు దేవసోత్ శ్రీనివాస్ నాయక్ రాథోడ్

నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 30 (వుదయం): తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం, లోటు వర్షపాతం, తగ్గుతున్న జలాశయాల నీటి నిల్వలతో రైతులు ఎదుర్కొంటున్న కరువు పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రాన్ని కరువు పీడిత రాష్ట్రంగా గుర్తించాలనిచా×ణ్మా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కామ్రేడ్ దేవసోత్ శ్రీనివాస్ నాయక్ రాథోడ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రైతాంగాన్ని ఆదుకునేందుకు రూ. 20 వేల కోట్ల ప్రత్యేక కరువు సహాయ ప్యాకేజీ ప్రకటించాలని, అర్హులైన రైతులందరికీ రూ. 2 లక్షల వరకు పంట రుణమాఫీ ప్రయోజనం అందించాలని కోరారు. వర్షాభావంతో పంటల సాగు, దిగుబడులు తగ్గి రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పంట నష్టపరిహారం, పెట్టుబడి రాయితీలు త్వరగా అందించాలని, కౌలు రైతులకు ఆర్థిక సహాయం, వ్యవసాయ కూలీలకు అదనపు ఉపాధి కల్పించాలని కోరారు. అలాగే తాగునీటి సరఫరా, పశువులకు మేత అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సాంకేతిక సమస్యలు, రేషన్ కార్డులు, కుటుంబ వివరాల్లో తేడాల కారణంగా రుణమాఫీ పొందని అర్హులైన రైతుల దరఖాస్తులను పునఃపరిశీలించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక బృందాన్ని పంపించి కరువు నష్టాలను అంచనా వేయాలని, చీణ=ఖీ, ాణ=ఖీ నిబంధనల ప్రకారం సహాయం అందించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని కామ్రేడ్ దేవసోత్ శ్రీనివాస్ నాయక్ రాథోడ్ విజ్ఞప్తి చేశారు.

2026బి27 సీజన్ లో సుమారు 4.25 లక్షల మెట్రిక్ టన్నుల చెరుకు క్రషింగ్ గానుగ లక్ష్యం

గాయత్రి షుగర్ ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ్ ప్రారంభం

వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు

నిజాంసాగర్ అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) : మండలంలోని మాగి గాయత్రి షుగర్ ఫ్యాక్టరీలో 2026బి27 ఆర్థిక సంవత్సరంలో సుమారు 4.25 లక్షల మెట్రిక్ టన్నుల చెరుకు గానుగ ఆడించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు గాయత్రి షుగర్ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు అన్నారు. నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామ పరిధిలోని గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు, కేన్ జీఎం వెంగల్ రెడ్డి చక్కెర కర్మాగారంలో శుక్రవారం చెరుకు క్రషింగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు మాట్లాడుతూ 2026బి27 ఈ ఆర్థిక సంవత్సరంలో సుమారు 4.25 లక్షల మెట్రిక్ టన్నుల చెరుపు క్రషింగ్ చేసేందుకు లక్ష్యంగా ఏర్పాటు చేసుకొని ముందుకు సాగుతున్నామని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని పేర్కొన్నారు. రైతుల దగ్గర నుంచి ఇప్పటికే 10,700 ఎకరాల్లో చెరుకు పంటను యజమాన్యం అగ్రిమెంట్ కుదుర్చుకుందని ఆయన అన్నారు. అదేవిధంగా రోజుకు 3,800 టన్నుల క్రషింగ్ సమర్థ్యంతో కర్మాగారాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ షాదుల్లా, డైరెక్టర్లు అనిత సింగ్, భాస్కర్ రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, సుగుణభూషణ రావు, పిఓ గోవింద్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

చైర్‌పర్సన్ దంపతులకు సనాతన హిందూ ఉత్సవ సమితి సత్కారం

ఆదిలాబాద్, వుదయంశ్రీ ప్రతినిధి : కార్తీక మాసం సందర్భంగా భుక్తాపూర్‌లోని మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ నివాసానికి సనాతన హిందూ ఉత్సవ సమితి సభ్యులు వెళ్లి కాగడా హారతిలో పాల్గొనాల్సిందిగా దంపతులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవాల నిర్వహణకు పురపాలక సంఘం తరఫున సహకారం అందించినందుకు సమితి అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్ ఖత్రి దంపతులను శాలువాతో సత్కరించి తులసి మొక్కను అందజేశారు. ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తప్పకుండా పాల్గొంటానని అనూష తెలిపారు.

ఈ కార్యక్రమంలో సమితి గౌరవ అధ్యక్షుడు కందుల రవీందర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు దశరథ్, ఉపాధ్యక్షులు సమనపల్లి నర్సింలు, మహిపాల్, ఊరడే సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజా పాలనపై దృష్టి పెట్టాలి

-బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గోపతి రాజయ్య

దండేపల్లి అక్టోబర్ 30 (వుదయం విలేఖరి) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మంచి పరిపాలన అందించే దిశగా ముందుకెళ్లాలని బీజేపీ కిసాన్ మోర్చా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గోపతి రాజయ్య అన్నారు ఈ సందర్భంగా దండేపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పస లేని సమావేశాలతో ఆగమాతున్న కాంగ్రెస్అనవసరంగా ాౌ×= ని రాద్ధాంతం చేస్తు కాలయాపన చేస్తుందని రాష్ట్రంలోని ఎల్నినో పరిస్థితులను పట్టించు కాకుండా మంత్రులు , ఎమ్మెల్యేలు డిల్లీలో తిరుగుతున్నారని ఎద్దేవ చేశారు రాష్ట్రంలో ఇటు కరెంట్ కోతలు,ప్రాజెక్టుల ద్వారా పంటలకి నీళ్లు అందకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్న రైతంగం ఫసల్ బీమ యోజన పతకాన్ని అమలు చేయకపోవడం వల్ల రైతులను మోసం చేస్తూ, ప్రభుత్వం తరుపున రైతులకి రైతు బీమా డబ్బులు ప్రభుత్వం చెల్లించకపోవడం వల్ల చనిపోయిన కుటుంబాలకి ఎలాంటి రైతు బీమా డబ్బులు అందడం లేదని ఆగస్టు నెలలో రెన్యువల్ చేయాల్సినప్పటికీ దానిపై ఎలాంటి స్పందన లేదన్నారు రాష్ట్రంలో ఇన్ని సమస్యలు ఉన్న వాటిని పట్టించుకోకుండా కేవలం రాహుల్ గాంధీ మెప్పు కోసం నాయకులు ప్రాకులాడుతున్నారన్నారుడిల్లి లోని రామ్ లీలా మైదానంలో ాౌ×= మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అలాగే ఈ దీపావళి పండుగకి అక్కడి వ్యపారులు,అందరూ రాహుల్ గాంధీకి మర్చంట్ అసోసియేషన్ తరపున నవంబర్ 10 తర్వాత కార్యక్రమం పెట్టుకోవాలని సూచించినా కూడా వినిపించుకోకుండా వ్యాపారుల పొట్ట కొడుతుండు,దాదాపు పదివేల కోట్ల లావాదేవీలు జరిగే ఈ మైదానాన్ని నిర్బంధించవద్దని చెప్పినా వినిపించుకోవడంలేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేవలం హిందూ పండగలను మాత్రమే టార్గెట్ చేస్తారన్నారు మొన్న జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టీచర్ ఎమ్మెల్సీల్లో నాలుగు రాష్ట్రాల్లో కేవలం ఒక స్థానానికి పరిమితమైన కూడా రాహుల్ గాంధీకి బుద్ధి రావడం లేదన్నారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఎర్రశీ విజేందర్,వనపర్తి రాకేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంబడి సురేందర్,కర్నాల కిషన్,కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శి కారుకూరీ తిరుపతి, జిల్లా టూర్ కన్వీనర్ లక్కాకుల బుచ్చన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు గొల్ల మల్లేష్, కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు గుర్రం రాజన్న, ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు గురు ప్రసాద్, శక్తి కేంద్రం ఇన్చార్జి రాస శ్రీనివాస్,మామిడిపల్లి వార్డ్ మెంబర్ నాలిమెల సుధీర్ వర్మ,శక్తి కేంద్ర ఇన్చార్జి సిపిరిశెట్టి శ్రీనివాస్,భూత్ అధ్యక్షులు రామ చంద్రయ్య,సీనియర్ నాయకులు టేకుమట్ల గురువయ్య,నాయకులు స్వర్గం శంకరయ్య,కర్నాల అశోక్,డికొండ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని రీ సర్వే పూర్తి చేయాలి:

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి)30 అక్టోబర్ 2026

రోజువారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని రీ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం నర్సాపూర్ (జి) మండలం చాక్ పల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన భూముల రీ సర్వే వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం రీ సర్వే చేయాల్సిన భూమి, పట్టా భూములు, ఎస్ఆర్ఎస్పీ భూములు, తదితర భూముల వివరాలు అడిగారు. భూముల హద్దుల గుర్తింపు పక్కాగా ఉండాలన్నారు. రీ సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. సర్వే బృందం మొత్తం సభ్యుల పర్యవేక్షణలో, సంబంధిత రైతుల సమక్షంలో మాత్రమే సర్వే చేపట్టాలన్నారు. నిర్ణీత గడువులోగా రీ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.

రీ సర్వే ప్రక్రియ చేపట్టే సిబ్బంది తప్పనిసరి ఎండ నుండి రక్షణ పొందేలా టోపీలు ధరించాలని సూచించారు. తాగునీరు తగినంత అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని పేర్కొన్నారు. అధికారులు, రైతుల పరస్పర సమన్వయంతో రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని తెలిపారు. స్థానిక రైతుతో మాట్లాడుతూ, ఆయన సాగు చేసిన పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి కొరత అంశాలను బేరీజు వేసుకొని తక్కువ నీటితో పండే పంటలు మాత్రమే పండించాలని సూచించారు. వ్యవసాయ క్షేత్రంలో పంట కుంటలు (ఫామ్ పాండ్) లు నిర్మించుకోవాలని అన్నారు. పంట కుంటల నిర్మాణంతో భవిష్యత్తులో నీటి ఇబ్బందులు కలగకుండా ఉంటాయని చెప్పారు. రైతులు తమ పంట పొలాలలో పంట కుంటలు నిర్మించుకునే విధంగా అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీకాంత్, సర్వేయర్ విలాస్, సర్పంచ్ సుధాకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ ర్యాలీకి కదిలిన కాంగ్రెస్ శ్రేణులు

- బస్సులకు జెండా ఊపిన డీసీసీ అధ్యక్షుడు నరేశ్ జాదవ్

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 30 :నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించనున్న భారీ ర్యాలీలో పాల్గొనేందుకు ఆదిలాబాద్ జిల్లా నుంచి 200 మంది నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం వద్ద డీసీసీ అధ్యక్షుడు డా. నరేశ్ జాదవ్ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఇతర జిల్లాల నుంచి ఢిల్లీ ర్యాలీకి వెళ్తున్న సుమారు 3 వేల మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు మావల మండలంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో భోజన ఏర్పాట్లు చేశారు. డా. నరేశ్ జాదవ్ స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షించి వారికి అవసరమైన సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబం ధర్నా

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఓ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబం కన్నీటి పర్యంతమైంది. ముత్తంపేట్ గ్రామ పంచాయతీలో 7సంవత్సరాలుగా పారిశుద్ధ్య కార్మికుడుగా పనిచేస్తున్న దుర్గం బండు అనే మూగ చెవిటి కార్మికుడిని సర్పంచ్ భర్త అయిన మోతీరామ్ అనే వ్యక్తి అకారణంగా విధుల నుంచి తొలగించారని ఆరోపిస్తూ అతని కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. మాటలు రాని, వినికిడి లోపం ఉన్న తనను అన్యాయంగా తొలగించారని బండు సంజ్ఞల ద్వారా తెలిపాడు. తన భార్య అంధురాలు కాగా ముగ్గురు ఆడపిల్లలు, ఒక బాబు ఉన్నారని, పంచాయతీ కార్మికుడిగా వచ్చే జీతంతోనే కుటుంబాన్ని పోషిస్తున్నామని, ఇప్పుడు ఉద్యోగం పోవడంతో రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేశాడు. మూగ, చెవిటి వాడైన తన భర్తను తిరిగి విధుల్లోకి తీసుకుని న్యాయం చేయాలని అంధురాలు అయిన భార్య, ముగ్గురు కూతుళ్లు, కొడుకుతో కలిసి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టింది. అకారణంగా తొలగించిన తన భర్తను వీధుల్లో తీసుకుని, తమకు న్యాయం చేయాలని కోరారు.

అడవి పందుల దాడిలో పంట నష్టపోయిన రైతుకు రూ.6 వేల పరిహారం.

దండేపల్లి: అక్టోబర్ 30 (వుదయం విలేఖరి) అడవి పందుల దాడిలో పంట నష్టపోయిన రైతుకు అటవీ శాఖ పరిహారం మంజూరు చేసింది.దండేపల్లి మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన ముత్తినేని రాజమణికి చెందిన వ్యవసాయ భూమిలో గత ఏడాది ఫిబ్రవరి 23, 24 తేదీల్లో అడవి పందులు పంటను ధ్వంసం చేశాయి. సర్వే నంబరు 58/1లో సాగు చేసిన ఎకరం భూమిలో పంట నష్టపోవడంతో బాధిత రైతు అదే ఏడాది మార్చి 12న అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు పంట నష్టాన్ని గుర్తించి జిల్లా అటవీ అధికారి సిఫారసు మేరకు రూ. 6 వేల పరిహారం మంజూరు చేశారు. మంచిర్యాల అటవీ సంరక్షణ అధికారి,క్షేత్ర సంచాలకులు ఎస్. శాంతారాం ఈ నెల 14 న ఉత్తర్వులు జారీ చేశారు. మంజూరైన పరిహారాన్ని బాధిత రైతుకు చెల్లించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అటవీ అధికారిని ఆదేశించారు.

పోషకాహారం,గుడ్ టచ్-బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన

జన్నారం,అక్టోబర్ 30 (వుదయం విలేఖరి) మండలంలోని తపాలాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం పీర్ ఎడ్యుకేషన్, పోషకాహారం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మురిమడుగుల కవిత-రాజన్న మాట్లాడుతూ..విద్యార్థులు సరైన పోషకాహారం తీసుకోవాలని, సమవయస్కుల బృందంలో చర్చిస్తూ మంచి విషయాలు నేర్చుకోవాలని, గుడ్ టచ్-బ్యాడ్ టచ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, కెరీర్ పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సలహాలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం తిరుపతి, ఉపాధ్యాయ బృందం, ఆశ కార్యకర్తలు లలిత, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని కాపాడి, క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించిన మాచారెడ్డి పోలీసులు

దయల్ 112కు సమాచారం అందగానే అప్రమత్తమైన జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్
ఫోన్‌లోనే ధైర్యం చెబుతూ కౌన్సెలింగ్ నిర్వహించిన మాచారెడ్డి ఎస్ఐ

కామారెడ్డి, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి):కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం పోతారం గ్రామానికి చెందిన 36 ఏళ్ల వ్యక్తి కుటుంబ సమస్యల కారణంగా భార్యతో గొడవపడి తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఆవేశంలో ఆత్మహత్య చేసుకుంటానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లిపోయాడు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు వెంటనే డయల్ 112 ద్వారా పోలీసులకు సమాచారం అందించారు.

సమాచారం అందుకున్న జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ తక్షణమే స్పందించి మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరవేసింది. అప్రమత్తమైన మాచారెడ్డి ఎస్ఐ వెంటనే సదరు వ్యక్తికి ఫోన్ చేసి మాట్లాడారు. ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోవద్దని, ధైర్యంగా ఉండాలని చెబుతూ ఫోన్‌లోనే కౌన్సెలింగ్ ప్రారంభించారు.మరోవైపు వ్యక్తి ఆచూకీ గుర్తించేందుకు పోలీసు సిబ్బంది సుధాకర్ రెడ్డి, నరేందర్ లను వెంటనే పంపించారు. ఎస్ఐ ఫోన్‌లో మాట్లాడుతూ అతనికి ధైర్యం చెబుతుండగానే సిబ్బంది అక్కడికి చేరుకుని అతన్ని సురక్షితంగా పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. అనంతరం భార్యాభర్తలిద్దరికీ కౌన్సెలింగ్ నిర్వహించి, సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించి అతన్ని క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు.డయల్ 112 ద్వారా అందిన సమాచారంపై పోలీస్ కంట్రోల్ రూమ్ సమన్వయం, మాచారెడ్డి ఎస్ఐ సమయస్ఫూర్తి, సిబ్బంది వేగవంతమైన స్పందనతో ఒక ప్రాణం ప్రమాదం నుంచి బయటపడింది. ఈ సందర్భంగా సమర్థవంతంగా విధులు నిర్వహించిన మాచారెడ్డి ఎస్ఐ కొండ విజయ్ , పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..జీవితం ఎంతో విలువైనది. ఎలాంటి సమస్యకైనా ఆత్మహత్య పరిష్కారం కాదు. కుటుంబంలో లేదా వ్యక్తిగత జీవితంలో సమస్యలు ఎదురైనప్పుడు ఆవేశానికి లోనుకాకుండా కుటుంబ సభ్యులు, పెద్దలతో మాట్లాడి సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. మానసిక ఒత్తిడికి గురైన వారికి కుటుంబ సభ్యులు అండగా నిలవాలి. మీ చుట్టుపక్కల ఎవరైనా ఆపదలో ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. అత్యవసర సహాయం కోసం డయల్ 112కు కాల్ చేయాలని సూచించారు.

ప్రభుత్వ విద్యాసంస్థలు, ఆసుపత్రులలో సౌకర్యాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు-

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

దండేపల్లి: అక్టోబర్ 30 (వుదయం విలేఖరి) జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ఇతర ప్రభుత్వ కార్యాలయాలను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,జూనియర్ కళాశాలను మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే,మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె ఆర్ ప్రసాద్ లతో కలిసి సందర్శించి కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులను టెండర్ ప్రక్రియ ద్వారా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, పనులను త్వరితగతిన పూర్తిచేసి జూనియర్ కళాశాలకు భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 10 వ తరగతి విద్యార్థులకు స్వయంగా గణిత పాఠ్యాంశాలను బోధించి, విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, రిజిస్టర్లు,పడకలు,రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య,ప్రైవేట్ ఆసుపత్రులలో ప్రసవాలు చేయించుకోవడానికి గల కారణాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించి గర్భిణులు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి,రెవెన్యూ సంబంధిత పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై తహసిల్దార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై మండల పరిషత్ అభివృద్ధి అధికారిని వివరాలు అడిగి నిర్మాణ పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలు, కార్యాలయాల్లో "స్వచ్ఛత" కార్యక్రమం

దండేపల్లి: అక్టోబర్ 30 (వుదయం విలేఖరి) మండలంలోని కాసిపేటలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఉత్తర్వుల ప్రకారం,కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాలు మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో "స్పెషల్ క్యాంపెయిన్ 6.0"లో భాగంగా స్వచ్ఛత (పరిశుభ్రత) కార్యక్రమాలను వేగవంతం చేసినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత తెలిపారు ఈ ప్రత్యేక ప్రచారంలో భాగంగా స్వచ్ఛత మరియు శుభ్రత హ్యాండ్ వాష్ ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు ఇందులో భాగంగా శుక్రవారం ప్రత్యేక కార్యక్రమ దినోత్సవంగా (ాఅవ ఖుఎ జుజవత్)అంగన్‌వాడీ కేంద్రాలు మరియు అనుబంధ కార్యాలయాల ప్రాంగణాల్లో స్వచ్ఛత కార్యక్రమాల నిర్వహణకు తగిన స్థలాలను గుర్తించడం.వ్యర్థాలు,పాత వస్తువుల తొలగింపు నిబంధనల ప్రకారం ఉపయోగంలో లేని పాత సామాగ్రి ని గుర్తించి తొలగించడం.ఈ-వేస్ట్ (వ-ఔఝర్వ) సేకరణ మీాజుఖీజజ మార్గదర్శకాల ప్రకారం విద్యుత్, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సరిగ్గా సేకరించి, వేరు చేయడం.ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న దస్త్రాలు, ప్రతిపాదనలను వేగంగా పరిష్కరించడం.ఈ ప్రచారంలో భాగంగా చేపట్టిన వివరాలను మరియు చర్యల నివేదికను సంబంధిత అధికారిక పోర్టల్స్ మరియు డాష్‌బోర్డ్‌లలో నమోదు చేస్తున్నట్లు తెలిపారు.సమాజంలో పరిశుభ్రత, ఆరోగ్యకరమైన పరిసరాల పట్ల అవగాహన పెంచడానికి ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో స్తానిక సర్పంచ్ వనిత సృజన్,పంచాయతీ కార్యదర్శి రాజేష్ ,జెండర్ స్పెషలిస్ట్ విజయ,ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు లిప్సిక,స్కూల్ టీచర్స్, అంగన్వాడీ టీచర్స్ సరిత, శ్యామల,ఆశా స్వర్ణలత పిల్లలు,తల్లులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులు

కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్ విభాగాల్లో ఖాళీలు

లక్షెట్టిపేట అక్టోబర్ 30 (వుదయం న్యూస్): లక్షెట్టిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. మహాత్మా సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగంలో ఒకటి, స్టాటిస్టిక్స్ విభాగంలో ఒకటి చొప్పున మొత్తం రెండు అతిథి అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.సంబంధిత సబ్జెక్టులో పీజీ ఉత్తీర్ణతతో పాటు కనీసం 55 శాతం మార్కులు సాధించి ఉండాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు ఉండాలని తెలిపారు.అర్హత కలిగిన అభ్యర్థులు నవంబర్ 4వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తమ దరఖాస్తులను సమర్పించాలని ప్రిన్సిపల్ సూచించారు.

దండేపల్లి ఘటనపై ప్రత్యేక పోలీస్ బృందం - రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా

దండేపల్లి: అక్టోబర్ 30 (వుదయం విలేఖరి) దండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘటనలపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు క్షేత్రస్థాయి పరిశీలన,సాంకేతిక ఆధారాల సేకరణతో సమగ్ర దర్యాప్తు వాస్తవాలను వెలికితీసే దిశగా ప్రత్యేక బృందం ఏర్పాటు చేసినట్లు రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా తెలిపారు మంచిర్యాల జోన్‌లోని మంచిర్యాల,దండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న ఘటనలపై పారదర్శకంగా, నిష్పక్షపాతంగా దర్యాప్తు నిర్వహించేందుకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు.ఈ బృందం సంఘటన స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత వ్యక్తులు,సాక్షులను విచారించడంతో పాటు సాంకేతిక ఆధారాలను సేకరించి విశ్లేషించనుంది. అందుబాటులో ఉన్న ఆధారాల ఆధారంగా సంఘటనల వాస్తవాలను, సంబంధిత వ్యక్తుల పాత్రను నిష్పక్షపాతంగా నిర్ధారించనుంది.దండేపల్లి, మంచిర్యాల పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు 24 గంటలూ అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని సీపీ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన ముందస్తు భద్రతా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.సోషల్ మీడియాలో ప్రచారమవుతున్న ఊహాజనిత,నిర్ధారణ కాని మరియు అసత్య సమాచారాన్ని నమ్మవద్దని,వాటి ఆధారంగా ప్రజలు ఆందోళనకు గురికావద్దని సీపీ సూచించారు. అధికారికంగా పోలీస్ శాఖ విడుదల చేసే సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని కోరారు.

ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ ప్రాధాన్యత. శాంతిభద్రతల పరిరక్షణకు రామగుండం పోలీస్ కమిషనరేట్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని సీపీ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు.

రైతులకు శాస్త్రీయ సాగుపై అవగాహన.

ఆసిఫాబాద్(వుదయం ప్రతినిధి)

మండలకేంద్రములోని ఎల్కపల్లి రైతువేదికలో పంటల సాగు, సస్యరక్షణపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా రైతు సేవ అండ్ మార్కెట్ లింక్ గ్రూప్ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ మధు హాజరై రైతులకు పలు విలువైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మధుకర్ మాట్లాడుతూ ప్రస్తుత పంటల పరిస్థితులు, చీడపీడల ఉధృతి, వాటి నివారణకు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. ముఖ్యంగా పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణకు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరి పంటలో కాండం తొలిచే పురుగు నివారణ చర్యలు, పప్పుదినుసుల సాగు విధానాలపై అవగాహన కల్పించారు.అలాగే సంప్రదాయ పంటలతో పాటు పామాయిల్ వంటి వాణిజ్య పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో యాసంగి సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను ఎంచుకోవడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించుకోవచ్చని వివరించారు.పత్తి సాగులో పంట కోత అనంతరం మిగిలే పత్తి కట్టెను తగలబెట్టకుండా ష్రెడర్ యంత్రం లేదా కల్టివేటర్ సహాయంతో చిన్న చిన్న ముక్కలుగా చేసి భూమిలో కలియదున్నాలని సూచించారు. తద్వారా పంట అవశేషాలు క్రమంగా సేంద్రియ ఎరువుగా మారి నేల సారవంతం పెరగడానికి దోహదపడతాయని వివరించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానం అందించడం, సాగు ఖర్చులు తగ్గించడం, నాణ్యమైన దిగుబడులు సాధించేలా ప్రోత్సహించడం లక్ష్యంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని రైతు సేవ సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ సదస్సులో రైతులు పలు వ్యవసాయ అంశాలపై శాస్త్రవేత్తతో చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామచందర్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీవిద్య, వంశీతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

పేద వృద్ధుడి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం

దండేపల్లి: అక్టోబర్ 30 (వుదయం విలేఖరి) మండలంలోని తాళ్లపేట గ్రామ గిరుకలవాడకు చెందిన గూడెం పెద్ద బోయిని చెంద్రయ్య (70) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు మృతుడు నిరుపేద కావడంతో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కంది సతీష్ కుమార్ నాయకులు,కార్యకర్తలతో కలిసి మృతుడి ఇంటికి వెళ్లి చెంద్రయ్య పార్థివదేహానికి నివాళులు అర్పించి,కుటుంబాన్ని పరామర్శించారు.

బోయిని చంద్రయ్య దహన సంస్కారాల కోసం మృతుడి భార్య బోయిని మల్లవ్వ మరియు వారి కుటుంబ సబ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్తిక సహాయం అంధించారు.ఈ కార్యక్రమంలో తాళ్ళపేట మాజీ సర్పంచ్ూాజూ సబ్యుడు అడై కాంతారావు,మాజీ ఉప సర్పంచ్ ఎర్రం మల్లేష్,గిరుకల సంఘం తాళ్ళపేట అద్యక్షులు చిన్న ఎల్లయ్య,నాయకులు గోపతి లక్ష్మయ్య,నాగమల్లు,రాజు,సల్లు ఉన్నారు.

మొండి బకాయిల వసూలుకు ప్రత్యేక కార్యాచరణ

నాగిరెడ్డిపేట,(వుదయం)అక్టోబరు 30:
మండలంలోని ధర్మారెడ్డి తెలంగాణ గ్రామీణ బ్యాంకులో సిబిఆర్ఎం శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల రుణాల రికవరీ, మొండి బకాయిల వసూళ్లపై సమీక్షించారు. అర్హత కలిగిన సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందేలా కృషి చేయాలని ఐకెపి ఏపిఎం కొమ్మ దత్తు సూచించారు. పాత రుణ బకాయిలు పూర్తిగా చెల్లిస్తే తిరిగి రుణాలు పొందే అవకాశం ఉంటుందని బ్యాంకు మేనేజర్ జ్ఞానేశ్వర్ కుమార్ తెలిపారు. సమావేశంలో ఫీల్డ్ ఆఫీసర్ భాను, జజలు, ఝాాలు, గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ.

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్‌నగర్ మండలం, ఆరెగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఆవుల యశ్వంత్ జయంతి వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్ము లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. గోదావరిఖని వాస్తవ్యులు ఆవుల రవి మరియు ఆవుల పద్మ గార్ల రెండవ కుమారుడు ఆవుల యశ్వంత్ స్మృత్యర్థం ఈ కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు సుమారు 102 ఎగ్జామ్ ప్యాడ్లతో పాటు పాఠశాల లోగోతో కూడిన ప్రత్యేక ఫ్లెక్సీని అందజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, విద్యార్థులకు ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా చేయూతనివ్వడం అభినందనీయమని విద్యార్థులు చదువులో రాణించాలని ఆకాంక్షించారు. ప్రత్యేక అదితి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు పరిష చంద్రశేఖర్ గారు

ఉపాధ్యాయులు టి. విజయలక్ష్మి, జిత్తు నాయక్, రౌతు రవిలతో పాటు గ్రామ పెద్దలు బిమన్‌కార్ వసంతరావు, రోహిణి రమణి, బిమన్‌కార్ గణపతి, జాబరీ దేవేందర్, చాప్లే రాజేందర్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పురుషోత్తం, దాము, రాజు, సంజీవ్, శ్రీకాంత్, శంకర్, ప్రభాకర్, భీమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరుపై అవగాహన

చట్టాలను గౌరవిస్తూ క్రమశిక్షణతో మెలగాలి
ఎస్సై శివకుమార్

నిజాంసాగర్, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి): విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు సమాజం పట్ల బాధ్యతాయుతంగా మెలగాలని నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ సూచించారు. శుక్రవారం నిజాంసాగర్ మండల పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు పోలీస్ శాఖ విధులు, చట్టాలు, నేరాలు, ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన 8, 9వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్సై శివకుమార్ పోలీస్ స్టేషన్ పనితీరు, పోలీస్ శాఖ విధులు, బాధ్యతలు, ప్రజలకు అందించే సేవలు, నేరాల నియంత్రణలో పోలీసుల పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు. పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలు, పరిసరాలను విద్యార్థులకు చూపిస్తూ పోలీసుల విధులపై అవగాహన కల్పించారు. చట్టాలను గౌరవించాలని, నేరాలు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.ముఖ్యంగా మైనర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపరాదని, మోటారు వాహనాల చట్టం, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. చిన్న వయస్సులోనే నేరాలకు పాల్పడితే భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని విద్యార్థులకు హితవు పలికారు.
విద్యార్థులు చిన్నతనం నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించుకొని, మంచి నడవడికతో సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పోలీస్ సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నరసయ్య, ఉపాధ్యాయులు రక్షణ కాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నీళ్లివ్వని బీఆర్ఎస్.. హామీలు నెరవేర్చని కాంగ్రెస్!

- ఇంద్రవెల్లి వేదికగా రెండు పార్టీలపై కవిత నిప్పులు
- తుమ్మిడిహెట్టి నుంచి చనాఖా--కొరటా వరకు ప్రాజెక్టులపై నిలదీత
- రైతు గర్జనకు ముందే కేటీఆర్‌కు సూటి ప్రశ్నలు..

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 30 : ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి, ప్రాణహిత వంటి జీవనదులు ప్రవహిస్తున్నా రైతుల పొలాలకు నీరందడం లేదని, అపారమైన ప్రకృతి సంపద ఉన్నా అభివృద్ధిలో జిల్లా వెనుకబడిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయలేకపోయారని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. రైతులకు నీళ్లివ్వని బీఆర్ఎస్ ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని రైతు గర్జన సభ నిర్వహిస్తోందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రైతులను పంటలు వేయవద్దని చెప్పే పరిస్థితి వస్తే.. ఆయన ఆ పదవిలో కొనసాగడానికి అర్హత ఏమిటని నిలదీశారు.

శుక్రవారం ఇంద్రవెల్లి పోరుగడ్డపై నిర్వహించిన 'పాంచజన్య సంకల్ప సభ'లో కవిత ప్రసంగం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై విమర్శలతో సాగింది. హైదరాబాద్ నుంచి భారీ కాన్వాయ్‌తో వచ్చిన ఆమెకు మార్గమధ్యంలో పార్టీ శ్రేణులు, మహిళలు, ఆదివాసీలు సంప్రదాయ నృత్యాలు, మంగళహారతులతో స్వాగతం పలికారు. సభకు ముందు ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాయంత్రం ఐదు గంటల సమయానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన ఆదివాసీలు, పార్టీ కార్యకర్తలతో సభా ప్రాంగణం నిండిపోయింది.
తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు పూర్తయితే సుమారు 2.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉన్నా, బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏళ్లుగా హామీలకే పరిమితమయ్యాయని కవిత విమర్శించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సుమారు 7.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కాగజ్‌నగర్ ప్రాంతంలో 1.05 లక్షల ఎకరాలకు నీరందించే అవకాశం ఉండగా, ప్రస్తుతం కేవలం ఆరు వేల ఎకరాలకే సాగునీరు అందుతోందని పేర్కొన్నారు. కేపీ రావు, జగన్నాథ్ ప్రాజెక్టులు కూడా పూర్తికి నోచుకోలేదని విమర్శించారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు విషయంలో గతంలో కుదిరిన ఒప్పందాలు, నీటి నిల్వ స్థాయిలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు సాగునీరు అందించలేని బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు రైతుల పేరుతో సభలు నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు.

రూ.368 కోట్లు.. రూ.2,100 కోట్లు ఎలా అయ్యాయి?

చనాఖా--కొరటా ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.368 కోట్ల నుంచి రూ.2,100 కోట్లకు ఎలా పెరిగిందని కవిత ప్రశ్నించారు. ఈ వ్యయ పెరుగుదల వెనుక ఏం జరిగిందో ప్రజలకు వివరించాలని, అప్పటి మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, జోగు రామన్న సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల పేరుతో జరిగిన ఖర్చులపై సమగ్ర వివరాలు వెల్లడించాలని కోరారు.

అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీ ఏమైంది?

ఇంద్రవెల్లి పోరాట చరిత్రను గుర్తుచేసిన కవిత.. రాంజీ గోండు, కొమురం భీమ్ తదితర ఆదివాసీ వీరులకు నివాళులర్పించారు. ఇంద్రవెల్లి కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ.25 లక్షలు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చి, రూ.5 లక్షలే ఇచ్చారని ఆరోపించారు. ఆదివాసీలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఐదు అంశాలతో పాంచజన్య సంకల్పం

విద్య, వైద్యం, యువతకు ఉపాధి, రైతు సంక్షేమం, ఆదివాసీల హక్కులను ప్రధానంగా తీసుకుని ఐదు అంశాలతో పాంచజన్య సంకల్పాన్ని ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే కాకుండా ప్రైవేటు విద్యాసంస్థల్లోనూ పేదలకు మెరుగైన విద్య అందించాలని, యువత వ్యాపారాలు ప్రారంభించేందుకు రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు రుణాలు అందించే విధానం తీసుకురావాలని ప్రతిపాదించారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.
ఆదివాసీలకు సంబంధించిన 27 ఐటీడీఏ జీవోలను పునరుద్ధరించాలని, 1972లో భూములు కొనుగోలు చేసిన ఆదివాసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ మహిళల్లో రక్తహీనత, పోషకాహార లోపం నివారణకు చర్యలు తీసుకోవడంతోపాటు రిమ్స్ చుట్టుపక్కల ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు.

రైతు గర్జనకు ముందే కేటీఆర్‌కు ప్రశ్నలు

నవంబర్ 1న ఆదిలాబాద్‌లో బీఆర్ఎస్ నిర్వహించనున్న రైతు గర్జన సభ నేపథ్యంలో కేటీఆర్‌ను కవిత పలు ప్రశ్నలు సంధించారు. పదేళ్ల పాలనలో ఆదిలాబాద్‌లో యూనివర్సిటీ, ఇంజినీరింగ్ కళాశాల ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. సీసీఐని, నిజామాబాద్ చక్కెర కర్మాగారాన్ని ఎందుకు పునఃప్రారంభించలేదని నిలదీశారు. పత్తి పంటకు పేరుగాంచిన జిల్లాలో టెక్స్‌టైల్ పార్కు ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. రైతులకు సాగునీరు అందించడంలో విఫలమైన బీఆర్ఎస్ ఇప్పుడు రైతుల కోసం గర్జిస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు.
కాంగ్రెస్, బీజేపీ ప్రజాప్రతినిధులు కూడా ముఖ్యమంత్రిని జిల్లా సమస్యలపై నిలదీయడం లేదని విమర్శించారు. బీజేపీ మత రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు.

బీసీలకు అవకాశాలు.. మాటల్లో కాదు చేతల్లో

సామాజిక న్యాయం గురించి ప్రసంగాలు చేయడం మాత్రమే కాకుండా ఆచరణలో చూపిస్తున్నామని కవిత అన్నారు. రెండు ఎమ్మెల్సీ స్థానాలకు బీసీ వర్గాలకు చెందిన శ్రీకాంత్ గౌడ్, ఆకాష్‌లను అభ్యర్థులుగా ఎంపిక చేసిన విషయాన్ని ప్రస్తావించారు. రాజకీయాల్లో అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఆదిలాబాద్ జిల్లా ఆశీర్వాదం, ప్రజల దీవెనల కోసమే ఇక్కడికి వచ్చామని పేర్కొంటూ.. తెలంగాణ రక్షణ సేనను ఆదరించి అన్ని స్థానాల్లో గెలిపించాలని కవిత ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

భక్తుల సౌకర్యాలే లక్ష్యం.. రాజన్న ఆలయ పనులకు వేగం

-- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

వేములవాడ, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) :దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా చేపట్టిన విస్తరణ పనులను వేగవంతం చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యానికి తావులేకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (వీటీడీఏ) ఆధ్వర్యంలో చేపడుతున్న రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల పురోగతిపై శుక్రవారం హైదరాబాద్‌లో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంతరావు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు,ఈ సందర్భంగా ఆలయ విస్తరణకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనుల ప్రస్తుత పరిస్థితి, టెండర్ల ప్రక్రియ, చేపట్టాల్సిన తదుపరి పనులు, భక్తులకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై అధికారులు సమగ్రంగా చర్చించారు. ఇప్పటికే ప్రారంభమైన పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు, మంజూరైన ఇతర పనులకు సంబంధించిన పరిపాలనా, సాంకేతిక ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సూచించారు. రాజన్న ఆలయానికి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో వారి అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు. ఆలయ పరిసరాల్లో మౌలిక వసతుల

కల్పన, భక్తులకు సౌకర్యవంతమైన దర్శన ఏర్పాట్లు, అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని శైలజా రామయ్యర్ సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించుకోవాలని, అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, ఉన్నతాధికారుల సూచనలకు అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో ఆర్అండ్‌బీ చీఫ్ ఇంజినీర్ రాజేశ్వర్‌రెడ్డి, దేవాదాయ శాఖ ధార్మిక సలహాదారు గోవింద హరి తదితర అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో నేల ఆరోగ్య పరిరక్షణ ఎంతో ముఖ్యం

కె వి కె శాస్త్రవేత్త వేణుగోపాల్

రామడుగు అక్టోబర్ 30 వు దయం ప్రతినిధి కరీంనగర్ జిల్లారామడుగు మండలంలోని గోపాల్ రావుపేట రైతు వేదికలో వ్యవసాయ శాఖకేవీక్ ఆధ్వర్యంలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం ద్వారా నేల ఆరోగ్య పరిరక్షణ పైన రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా కేవీకే శాస్త్రవేత్త వేణుగోపాల్ మాట్లాడుతూ, వ్యవసాయంలో నేల ఆరోగ్య పరిరక్షణ ఎంతో ముఖ్యమని, భూసారం తగ్గకుండా భవిష్యత్ తరాలకు సైతం ఆరోగ్యకరమైన నేలను అందించాల్సిన బాధ్యత ప్రతి రైతుపై ఉందని తెలిపారు. రసాయన ఎరువుల వినియోగాన్ని నేల పరీక్షల ఆధారంగా సమతుల్యంగా చేపట్టాలని, సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, జీవ ఎరువుల వినియోగాన్ని పెంచాలని సూచించారు. పంటల మార్పిడి విధానాన్ని అనుసరించడం ద్వారా నేలలో పోషక సమతుల్యతనుకాపాడుకోవచ్చనివివరించారు.అదేవిధంగా, నేలలోతేమనుసంరక్షించడానికి మల్చింగ్ పద్ధతినిఅవలంబించాలని, పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలియదున్నడం ద్వారా సేంద్రియ కర్బన శాతాన్ని పెంచుకోవచ్చని సూచించారు. వ్యవసాయంలో అధిక రసాయనాల వినియోగం వల్ల నేల ఆరోగ్యంపై కలిగే దుష్ప్రభావాలను వివరించి, ప్రకృతి అనుకూల వ్యవసాయ పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు అవగాహన కల్పించారు. నేల ఆరోగ్యమే రైతు ఆర్థిక అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు.రైతు లు ఉద్యాన వన పంటలైన పామ్ ఆయిల్, కూరగాయల సాగుకు మొగ్గుచూపాలని తెలిపారు
అనంతరం ఏడీఏ చొప్పదండి ఎన్.ప్రియదర్శిని మాట్లాడుతూ, రైతులు వ్యక్తిగతంగా పంటల సాగుతో పాటు రైతు

ఉత్పత్తిదారుల సంఘాల (ఫీూం)లో భాగస్వాములు కావాలని సూచించారు. ఎఫ్‌పీఓల ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ, నిల్వ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ వంటి సౌకర్యాలను సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని, తద్వారా రైతులు తమ ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు మరియు గిట్టుబాటు ధరలు పొందవచ్చని వివరించారు.
ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం లోటు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలనిసూచించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో తక్కువ నీటితో పండించే ప్రత్యామ్నాయ పంటలైన మొక్కజొన్న,పెసర, మినుము,వేరుశెనగ,ప్రొద్దుతిరుగుడు, నువ్వులు తదితర పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటల ఎంపిక, విత్తనాల ఎంపిక చేపట్టాలనికోరారు.వ్యవసాయంలో దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నేల ఆరోగ్య పరిరక్షణ, నీటి పొదుపు, పంటల వైవిధ్యీకరణ, సేంద్రియ వ్యవసాయం వంటి పద్ధతులను రైతులు ఆచరణలో పెట్టాలని సూచించారు.ఈ సందర్భంగా పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం 24వ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులకు చూపించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం రైతులకు పెట్టుబడి అవసరాల సమయంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, రైతులు ఈ మొత్తాన్ని విత్తనాలు, ఎరువులు మరియు ఇతర వ్యవసాయఅవసరాలకు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం.ప్రభావతి, ఏఈఓ అనంతరాజు, గుండి గ్రామ సర్పంచ్ మల్లేశం, రామచంద్రాపూర్ గ్రామ సర్పంచ్ రాజేష్,పాక్స్ డైరెక్టర్ మల్లారెడ్డి స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)
ఆయుష్ మిషన్ పరిధిలోని వివిధ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఔట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. హరిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి గల

అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.మల్టీపర్పస్ వర్కర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నవంబర్ 3న ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టరేట్‌లో రాత పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులందరూ సకాలంలో పరీక్షకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు.

వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

-- పంప్‌హౌస్‌లలో యంత్రాలను సిద్ధంగా ఉంచాలి.
-- మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశం.

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) : ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రానున్న వేసవిలో జిల్లాలో తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. వేసవి కాల సన్నద్ధత, తాగునీటి సరఫరా నిర్వహణపై శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మిషన్ భగీరథ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అగ్రహారం, రుద్రవరం పంప్‌హౌస్‌లలోని పంపుసెట్లను ఎల్లప్పుడూ పనిచేసే స్థితిలో ఉంచాలని సూచించారు. అవసరమైన యంత్రాలు, పరికరాలను ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. వేసవి ముగిసే వరకు ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా పటిష్ఠమైన కార్యాచరణ రూపొందించుకోవాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ రాములు, ఈఈలు ముజాహిద్ అన్వర్, సుమలత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రాము, విశ్వన్ తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ బయలుదేరిన కాంగ్రెస్ నేతలు

జెండా ఊపి యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య ఆధ్వర్యంలో ఓట్ చోరీకి నిరసనగా నవంబర్ 1వ తేదిన జరగబోయే "ఛలో ఢిల్లీ" కార్యక్రమానికి జగిత్యాల జిల్లా కు చెందిన కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు బస్ లో వెళు తుండగా అట్టి బస్సు ను జెండా ఊపి ప్రారంబించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ మా ఊరు అంతర్గం గ్రామంలో 786 మందికి నోటీసులు రావడం ఆశ్చర్యం కలిగించే విషయం అని చనిపోయిన వారివి డబల్ ఓట్లు ఉంటే తొలగించాల్సిందేనని ఎమ్మెల్యే మాజీ మంత్రుల కు కూడా నోటీసులు రావడం చూస్తే ఎస్ఐఆర్ ప్రక్రియ పై సామాన్యులకు సందేహాలు కలుగుతున్నాయని పేద మధ్యతరగతి ప్రజలు కూలి పనికి వెళ్లే వారు నోటీసులకు ఎలా స్పందిస్తారని కనీస అవగాహన కూడా వారికి ఉండదన్నారు పేద మధ్యతరగతి ప్రజలు మొదటి నుండి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా వుంటుందని ఎస్ఐఆర్ ప్రక్రియ తో పేద వారి ఓట్లు తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఖర్గే రాహుల్ గాంధీ ఇండియా కూటమి నేతలు ఈ ప్రక్రియ ను పూర్తి గా ఖండిస్తున్నారని ప్రధాన ఎన్నికల అధికారీ జ్ఞానేష్ కుమార్ ని విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా ఢిల్లీ బయలు దేరుతున్న జగిత్యాల నాయకుల బస్సు ను జెండా ఊపి ప్రారంబించారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

రక్తదాన శిబిరంపై అవగాహన.

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ లో రక్తదాన శిబిరంపై పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు.
ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ పట్టణంలోని ఇందిరా మార్కెట్‌లో పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు.
ఈ నెల 31న ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రక్తదాన శిబిరం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని పోలీసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ టౌన్ ఎస్ఐ బి. యాదగిరి, ఏఎస్ఐ అనిల్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రధాన లక్ష్యం

తెలంగాణ రాష్ట్ర వెలుమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

మెట్ పల్లి అక్టోబర్ 30 (వుదయం విలేకరి) అభివృద్ధి సంక్షేమ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు ఇందులో భాగంగా మెట్పల్లి ఎస్సారెస్పీ నూతన భవన నిర్మాణానికి స్థానిక మున్సిపల్ చైర్మన్ మైలారంపు లింబాద్రి తో కలిసి టెంకాయ కొట్టి పనులను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా

ప్రభుత్వం ఎల్లప్పుడు అభివృద్ధి సంక్షేమం కోసమే కృషి చేస్తుందని అందులో భాగంగానే నూతన ప్రభుత్వ కార్యాలయ నిర్మాణానికి భూమి కూడా చేసుకోవడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

రైతులందరికీ ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్
- అగ్రి స్టాక్ ద్వారా రైతుల భూములు, పంటల వివరాలను డిజిటలైజేషన్ చేయాలి
- వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను రైతు సంఘాల ద్వారా సద్వినియోగం చేసుకోవాలి
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలతో సిద్ధంగా ఉంచాలి

జగిత్యాల అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) రైతుల సమగ్ర వివరాల సేకరణలో భాగంగా ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో తప్పనిసరిగా నమోదు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు అగ్రి స్టాక్ వ్యవసాయ యాంత్రీకరణ ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభ ఏర్పాట్ల పై శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పాల్గొని సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు రైతులకు సంబంధించిన సమగ్ర సమాచారం అందుబాటులో ఉంటే ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ వ్యవసాయ పథకాలను అర్హులైన రైతులకు సమర్థవంతంగా అందించేందుకు వీలవుతుందని తెలిపారు ప్రతి రైతుకు సంబంధించిన భూములను జియో ట్యాగింగ్ చేయడంతో పాటు రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా క్షేత్రస్థాయిలో సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు ఈ డేటా ఆధారంగా ఏ ప్రాంతాల్లో ఉద్యాన పంటల సాగు అధికంగా ఉంది ఏ మండలాల్లో ఏయే పంటలను ప్రోత్సహించవచ్చు అనే అంశాలను క్షుణ్ణంగా విశ్లేషించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు అలాగే వీబీజీ రామ్ జీ పథకం కింద చేపట్టాల్సిన పనులను గుర్తించేందుకు ముఖ్యంగా భూగర్భ జలాలు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో నీటి సంరక్షణకు అవసరమైన పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టేందుకు ఈ సమాచారం ఉపయోగపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు గతంలో ప్రభుత్వమే వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను పంపిణీ

చేసేదని ప్రస్తుతం ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని యంత్రాల కొనుగోలు బాధ్యత సంబంధిత సంఘాల పైనే ఉంటుందని తెలిపారు ప్రభుత్వం మంజూరు చేసిన యూనిట్లు క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయిలో ప్రారంభమయ్యేలా రైతులు సంఘాలుగా ఏర్పడి పరికరాలను వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు ప్రతి నియోజకవర్గానికి కనీసం ఒక పీఏసీఎస్‌ను ఎంపిక చేసి వాటి ద్వారా సీహెచ్‌సీ యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు వ్యవసాయ యాంత్రీకరణ పథకం లక్ష్యం నెరవేరేలా అర్హులైన రైతు సంఘాలను గుర్తించి యూనిట్ల ఏర్పాటును వేగవంతం చేయాలని సూచించారు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందస్తుగా సిద్ధం చేయాలి

ధాన్యం కోతలు వేగవంతమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు ప్రస్తుతం మార్కెట్‌లో ధాన్యానికి మంచి ధర లభిస్తుండటం తో రైతులు ప్రైవేట్ వ్యాపారుల వద్ద పంటను విక్రయిస్తున్నారని తెలిపారు అయితే రానున్న రోజుల్లో కోతలు మరింత పెరిగి ఒకేసారి పెద్ద మొత్తంలో ధాన్యం మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు ఆ సమయంలో రైతులు నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించుకునేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటే ప్రైవేట్ మార్కెట్‌లో కూడా పోటీ ధరలు లభించే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో లేకపోతే వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి రైతుల నుంచి తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన గోనె సంచులు వేయింగ్ యంత్రాలు తేమ శాతం కొలిచే యంత్రాలు ప్యాడీ క్లీనర్లు తదితర సామగ్రిని పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు కొనుగోళ్ల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలను ముందుగానే సమకూర్చుకోవాలని రైతులకు సకాలంలో సేవలు అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు ఈ సమావేశంలో అగ్రికల్చరల్ హార్టికల్చర్ సహకార మార్కెటింగ్ డిఆర్డిఏ వెటర్నరీ సివిల్ సప్లై శాఖల జిల్లా అధికారులు నాబార్డ్ ప్రతినిధి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

నేరెళ్లలో కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్న పలువురు నాయ కులు

ధర్మపురి అక్టోబర్30(వుదయం ప్రతినిధి):

ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్,బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో పలువురు నాయకులు గులాబీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కాసారపు రాజా గౌడ్, మామిడి పెల్లి రాజయ్య,జంగిలి మహేష్, తీగల దుబ్బయ్య, కాసారపు సాంబ య్య, గుర్రం మొగిలి,తీగల.తిరుపతి, కందుల మహే ష్,ఇరుగదిండ్ల రఘుప తి,గొల్ల పల్లి వెంకటేష్,దూలం మల్లేశ్, బత్తిని సతీష్,ఓరగంటి బాబు లకు కొప్పుల ఈశ్వర్ గులాబీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకు లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్ని కల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన విధానాలు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నాయ కత్వం పట్ల ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు వెల్లడించారు.ఈ కార్యక్ర మంలో బీఆర్ ఎస్ నాయకులు గుం పుల.రమేష్, కందుల.మహేష్,నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దపల్లిలో టౌన్ పోలీసుల కార్డన్ సెర్చ్.. 15 బైక్‌లు స్వాధీనం

ధ్రువపత్రాలు లేని వాహనాలపై పోలీసుల కొరడా.. అద్దె ఇళ్ల యజమానులకు కీలక సూచనలు

పెద్దపల్లి, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)

పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పెద్దపల్లి పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం రంగంపల్లి (బండలల్ల) ప్రాంతంలో చేపట్టిన ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 15 ద్విచక్ర వాహనాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి టౌన్ ఎస్ఐ జి. రాజశేఖర్ మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు తమ ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా నంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి, పనుల నిమిత్తం వచ్చి నివాసం ఉంటున్న వారికి ఇళ్లను అద్దెకు ఇచ్చే యజమానులు తప్పనిసరిగా వారి గుర్తింపు కార్డులు, వివరాలను సేకరించాలని సూచించారు. పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ప్రజల భద్రత, నేరాల నియంత్రణలో భాగంగానే ఇలాంటి తనిఖీలు చేపడుతున్నామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు.

లొంగిపోయిన మాజీ మావోయిస్టు నేత కంకణాల రాజిరెడ్డికి పునరావాసం

పెద్దపల్లి, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం కల్పించే సంక్షేమంలో భాగంగా పునరావాసం కింద మాజీ మావోయిస్టు కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్‌కు ఆయనతోపాటు ఆయన సతీమణి మాజీ మావోయిస్టు రామ్‌కీలకు 597 సర్వే నెంబర్లు 250 చదరపు గజాల ఇంటి స్థలాన్ని అందించారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయంలో పట్టాను అందించారు.

కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేటకి చెందిన మాజీ మావోయిస్టు కంకణాల రాజిరెడ్డి లొంగిపోయినందున పునరావాసం జీవన భృతి కింద ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టిందని తహసీల్దార్ రాముడు 'తెలుగు ప్రభ'తో పేర్కొన్నారు. ఇటీవల స్థల సేకరణ చేసి భూమి పట్టాను అందించడం జరిగిందని తెలిపారు. వీరిలో గ్రామ పాలన అధికారి అనిల్, ఆర్ఐ వినోద్‌లు ఉన్నారు.

వేధింపులకు గురైతే భయపడొద్దు

ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోండి: న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీనిజ కోహిర్కర్

పెద్దపల్లి, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)

ఎవరైనా వేధింపులకు గురైతే భయపడకుండా ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి శ్రీనిజ కోహిర్కర్ సూచించారు. బాలల హక్కుల పరిరక్షణ, వేధింపుల నివారణే లక్ష్యంగా సురక్షిత్ బచ్పన్ అభియాన్‌లో భాగంగా పెద్దపల్లి రంగంపల్లిలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే పాఠశాలలో శుక్రవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల ఆదేశాల మేరకు కార్యక్రమానికి హాజరైన శ్రీనిజ కోహిర్కర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, లైంగిక వేధింపులు, మానవ అక్రమ రవాణా నుంచి పిల్లలను రక్షించేందుకు చట్టాలు ఉన్నాయని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురైతే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నేరుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించినా ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. బాలల సహాయం కోసం 1098, న్యాయ సహాయం కోసం 1500 టోల్‌ఫ్రీ నంబర్లను సంప్రదించాలని వివరించారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ విభాగం నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు రాచూరు శ్రీకాంత్, నరేష్, శరత్, బర్ల రమేష్, ఝాన్సీ, రమ, కల్పన, శ్యామల, డీసీపీవో సిబ్బంది, పాఠశాల ప్రిన్సిపల్, పాల్గొన్నారు.

జానారెడ్డికి 24 గంటల్లో క్షమాపణ చెప్పాలి

తీన్మార్ మల్లన్నకు డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత బహిరంగ లేఖ

నల్లగొండ జిల్లా అక్టోబర్ 30(వుదయం ప్రతినిధి

నల్గొండ పట్టణ కేంద్రంలో డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డిపై తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత పేర్కొన్నారు. జానారెడ్డికి, జిల్లా ప్రజలకు 24 గంటల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆయన చేపట్టిన పాదయాత్రలో నిరసనలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ మేరకు తీన్మార్ మల్లన్నకు ఆయన బహిరంగ లేఖ విడుదల చేశారు. ఐదు దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన జానారెడ్డి హింసాత్మక రాజకీయాలకు దూరంగా ఉంటూ అజాతశత్రువుగా పేరు సంపాదించారని పేర్కొన్నారు. నక్సలైట్ల లొంగుబాటు, ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేసిన మానవతావాదిగా, జిల్లాలో శాంతియుత రాజకీయాలకు బాటలు వేసిన నాయకుడిగా కొనియాడారు. నయీం లాంటి నరహంతకుడిని పెంచి పోషించిన బీఆర్ఎస్‌ను ప్రశ్నించకుండా జానారెడ్డిపై ఆరోపణలు చేయడం రాజకీయ అవగాహన లేమికి నిదర్శనమని విమర్శించారు. జిల్లా తాగు, సాగునీటి అవసరాలను తీర్చేందుకు పాలకులను ఒప్పించి పలు అభివృద్ధి పథకాలను తీసుకొచ్చిన ఘనత జానారెడ్డికి దక్కుతుందన్నారు. బలహీన వర్గాల రిజర్వేషన్ల అమలుకు ఆయనే కారణమంటూ అసత్య ప్రచారం చేయడం తగదన్నారు. దళిత, బహుజన, గిరిజన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. బీసీ బిడ్డను నల్లగొండ డీసీసీ అధ్యక్ష పదవి రావడంలోనూ జానారెడ్డి ప్రోత్సాహం ఉందని తెలిపారు. బాలు నాయక్, శంకర్ నాయక్, కొండేటి మల్లయ్య తదితర నాయకులకు రాజకీయ మార్గదర్శకత్వం వహించారని వివరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో జానారెడ్డి చేసిన సహాయాన్ని మరిచిపోయి ఆయనపైనే విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. రాజకీయ భీష్ముడిగా పేరొందిన జానారెడ్డి ఏనాడూ వ్యక్తిగత విమర్శలకు దిగలేదని, అవినీతి మచ్చలేని నిరాడంబర నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని పేర్కొన్నారు. బీసీల రాజకీయ ఐక్యతకు కృషి చేయాల్సింది పోయి, వ్యక్తిగత విమర్శలతో విభేదాలు సృష్టించవద్దని తీన్మార్ మల్లన్నకు సూచించారు. బీసీ రాజ్యాధికారం కోసమే పాదయాత్ర చేస్తున్నారా? లేక బీసీల రాజకీయ భవిష్యత్తును దెబ్బతీసేందుకా? అని ప్రశ్నించారు. ఇకనైనా అసత్య ప్రచారాలు, అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని, లేదంటే కాంగ్రెస్ కార్యకర్తలు, జానారెడ్డి అభిమానుల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు జిల్లాపల్లి పరమేష్, శాలి గౌరారం మండల అధ్యక్షుడు చింత ధనుంజయ, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ముంతాజ్ అలీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పగిళ్ల రాజు, చర్లపల్లి గౌతమ్, వేముల గోపీనాథ్, మట్టపల్లి నాగరాజు, జమ్మూ అశోక్, ఆకటి సైదులు, ఎండీ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

శవ, చిల్లర రాజకీయాలు బట్టి విక్రమార్క నైజాం కాదు

- తెల్దార పల్లి రౌడీలు, గుండాలే రామారావు ని హత్య చేశారు
- ఎర్రజెండాని నమ్ముకున్న వ్యక్తిని .... ఆ పార్టీ నాయకులే హతమార్చారు
- నిజాయితీ పరుడైన రామారావు ఆత్మ శోభిస్తుంది...
- పాతర్లపాడు విలేకరుల సమావేశంలో. మత్తెపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెల్లడి..

చింతకాని అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి):

మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మత్తెపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శవ రాజకీయాలు చిల్లర రాజకీయాలు చెయ్యటం మా నాయకుడు తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నైజం కాదని మండిపడ్డారు. గత ఏడాది క్రితం పాతర్లపాడు గ్రామంలో సిపిఎం రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రజలు సామినేని రామారావుని హత్య చేసిన విషయం అందరికి తెలిసిందే ఆయనను హత్య చేసిన నిందితులను పట్టుకునేందుకు ఒకవక్క సిపిఎం రాష్ట్ర నాయకులు మరోపక్క కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అందరూ కలిసి పోలీస్ శాఖ వారికి ఫిర్యాదు చేయడం జరిగింది . సిపిఎం నాయకులు అనేక కార్యాలయాల ముందు ధర్నాలు రాస్తారోకోలు కూడా చేసిన పరిస్థితులు మనందరికీ తెలుసున్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీస్ డిపార్ట్మెంట్ డిజిపి హోదాలో కేసును దర్యాప్తు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిన విషయం తెలిసిందే అన్నారు. అప్పటినుండి పోలీసు వారు అనేక కోణాలలో దర్యాప్తు చేపడుతూ ఉన్నారు. పోలీస్ యంత్రాంగం తో పాటు బెంగుళూరు ఫోరెన్సిక్ సైన్స్ అండ్ టెక్నాలజీ సాంకేతిక ల్యాబరేటరీ వారికి సహకారంతో అనేక కోణాలలో విచారణ జరిపించి నిందితులను సేదించి పట్టుకొని అరెస్టు చేస్తే.. సిపిఎం పార్టీ కేంద్ర నాయకుడు దోషులు తమ అనుచరులేనని తేలితే దానిని కప్పిపుచ్చుకునేందుకు రామారావు గ్రామం పాతర్లపాడు వచ్చి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి. కాంగ్రెస్ నాయకుడే భట్టి విక్రమార్కే ఈ హత్య చేయించాడని. అమాయకులైన తెల్దారు పల్లి వారిని ఖమ్మం పోలీస్ కమిషనర్ అరెస్టు చేశారని. కేసును తప్పు దోవ పట్టిస్తున్నారని మాట్లాడుతుంటే వినటానికి విడ్డూరంగా ఉందన్నారు. దోషులు ఎవరు అనేది పోలీసులు అహర్నిశలు కష్టపడి హంతకులను పట్టుకుని రిమాండ్ చేస్తే వారు తెల్దార్ పల్లి కి చెందిన తమ్మినేని వీరభద్రం అనుచరులని వారికి అనేక కేసుల్లో నేరచరిత్ర కలిగి ఉన్న రౌడీలు, గుండాలని వారితోనే సొంత పార్టీ నాయకుడైన రామారావు ని హత్య చేయించడం జరిగిందని,దీనిని ఈ మండలం, జిల్లా, రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని అనేది తేటతెల్లంగా కనిపిస్తుంది అన్నారు.

అత్త రాజకీయాలు మానుకోవాలని పల్లెల్ని పచ్చని పంటలతో కళకళలాడాలని ఎలాంటి కక్షలకు కార్పణ్యాలకు తావునివ్వకూడదని దృఢ సంకల్పంతో అభివృద్ధి లో ముందుకు సాగుతున్న భట్టి విక్రమార్క పై ఇలాంటి నిందలు వేయడం మానుకోవాలన్నారు. సొంత తమ్ముడిని పాతాళానికి నేరచరిత్ర కలిగిన సిపిఎం నాయకుడికి రామారావు లాంటి నాయకుడిని హతమార్చడం పెద్ద లెక్క కాదన్నారు. కచ్చితంగా రామారావు లాంటి నిజాయితీ, నిస్వార్థ నాయకుని చంపడం ఆ నిందను అమాయకులపై వేయడం ఆయన ఆత్మ శోభిస్తుందని తెలిపారు.ఇప్పటికైనా ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. చట్టం ఎవరిని వదిలిపెట్టదని దోషులెంతటివారైనా కచ్చితంగా శిక్షిస్తుందని తెలిపారు కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మడిపల్లి భాస్కర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొప్పుల గోవిందరావు జిల్లా నాయకులు కూరపాటి కిషోర్, బందెల నాగార్జున, పెంట్యాల అప్పారావు చింతకాయల వందనం సర్పంచులు కిలారి మనోహర్, తవుల నాగేశ్వరరావు, మండల నాయకులు కొండ్ల పిచ్చయ్య యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంచుమర్తి రామకృష్ణ, తాళ్లూరి బాలాజీ, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

ఈహెచ్ఎస్ వైద్య సేవలు పెన్షనర్లకు సక్రమంగా అందించాలి

- పెన్షనర్ల సమస్యలు పరిష్కరించకుంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతాం
- రాష్ట్ర ప్రభుత్వానికి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పేరి వెంకటరెడ్డి హెచ్చరిక

నల్లగొండ, జిల్లా అక్టోబర్ 30వుదయం ప్రతినిధి

నల్గొండ పట్టణ కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్లకు ఈహెచ్ఎస్ (ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్) ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పేరి వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షనర్ల సమస్యలను పరిష్కరించకపోతే త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. శుక్రవారం నల్లగొండ జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సామాజిక సేవా భవనంలో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 60 ఏళ్లు దాటిన పెన్షనర్లకు వైద్య సేవలు అత్యంత అవసరమని, ఈహెచ్ఎస్ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అయితే ఈ పథకం అమలులో సరైన విధివిధానాలు రూపొందించకపోవడం వల్ల పెన్షనర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. గతంలో ఎలాంటి ముందస్తు ఏర్పాట్లు, ఆసుపత్రులతో చర్చలు లేకుండానే 1.5 శాతం చందా కోత విధించి పథకాన్ని అమలు చేయడం వల్ల సమస్యలు తలెత్తాయని అన్నారు. వైద్యశాలలతో సమావేశాలు నిర్వహించి, చికిత్స అందించే విధానంపై స్పష్టత తీసుకురావాల్సి ఉన్నప్పటికీ అలా జరగలేదని పేర్కొన్నారు. ఈహెచ్ఎస్ అమలుపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ఉన్నతాధికారులు సంఘాలతో సమావేశం నిర్వహించకపోవడం విచారకరమన్నారు. ఈ పథకం కింద ఆసుపత్రుల్లో చేరి చికిత్స పొందే ఇన్‌పేషెంట్లకే కాకుండా ఇతర పెన్షనర్లకు కూడా రోగ నిర్ధారణ పరీక్షల్లో 30 నుంచి 50 శాతం రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి పెన్షనర్‌కు ఏడాదికి ఒకసారి ఉచితంగా పూర్తి శరీర ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని కోరారు. పెన్షనర్లు నూతన ఆరోగ్య కార్డులను త్వరగా అప్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం పెన్షనర్లకు చెల్లించాల్సిన ప్రయోజనాల విషయంలోనూ జాప్యం చేస్తోందని పేరి వెంకటరెడ్డి విమర్శించారు. పీఆర్సీ గడువు ముగిసి మూడేళ్లు గడుస్తున్నా కొత్త పీఆర్సీ అమలు చేయకపోవడంతో ఒక్కొక్క పెన్షనర్ నెలకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు నష్టపోతున్నారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించే వారికే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వానికి అనుకూల ఫలితాలు వస్తాయని, లేనిపక్షంలో పెన్షనర్లు తమ ఓటుతో సమాధానం చెబుతారని స్పష్టం చేశారు. సంఘ బాధ్యులంతా సేవా దృక్పథంతో పనిచేయాలని, గాయం నారాయణరెడ్డిని ఆదర్శంగా తీసుకొని పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంఘ డైరీకి ప్రకటనలు ఇప్పించి దాతలతో పాటు కొత్త సభ్యత్వాల నమోదును విస్తృతం చేయాలని కోరారు.

సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం

సమావేశానికి జిల్లా అధ్యక్షుడు జి. వెంకట్‌రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు పేరి వెంకటరెడ్డి పెన్షనర్ల వైద్య సమస్యల పరిష్కారం కోసం స్వయంగా ఆసుపత్రులను సందర్శించడం, ఫోన్ ద్వారా బాధితులకు సహాయం అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని వివరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుల సేవలను కూడా కొనియాడారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉస్మాన్ పాషా, ఆర్థిక కార్యదర్శి ప్రసాద్‌రావు, అసోసియేట్ అధ్యక్షుడు సీతారామయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, యుగేందర్‌రెడ్డి, భవన కమిటీ చైర్మన్ గాయం నారాయణరెడ్డి తదితరులు ప్రసంగించారు. జిల్లా గౌరవాధ్యక్షుడు రంగయ్య, అసోసియేట్ అధ్యక్షుడు మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎం.డి. హుస్సేన్, ఆర్థిక కార్యదర్శి సీహెచ్. యాదగిరి, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, కృష్ణయ్య, కార్యదర్శులు నారాయణరెడ్డి, రఘునాథం, వెంకటరెడ్డి, మోహన్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి శంకర్‌రెడ్డి, నాగేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంతోష్‌రెడ్డి, రామలింగం, శంకర్‌తోపాటు నల్లగొండ మండల అధ్యక్షుడు సత్యం, కార్యదర్శి వాసుదేవ్, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రచార కార్యదర్శి శంకర్‌రెడ్డి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

చలో ఢిల్లీ

ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమానికి బయలుదేరిన సింగిరెడ్డి నరేష్ రెడ్డి

కోరుట్ల అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)

ప్రభుత్వ విములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించనున్న ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో పాల్గొనేందుకు తెలంగాణ గల్ఫ్ ఎన్ఆర్ఐ బోర్డ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి మేడిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బద్దం రాజిరెడ్డిలతో కలిసి సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు

సత్తుపల్లిలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి

ఖమ్మం వుదయం బ్యూరో సత్తుపల్లి, అక్టోబర్ -30

ప్రజా ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి, ప్రోత్సహిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి సత్తుపల్లి పట్టణంలో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన ప్రతిష్టాత్మక ఇండోర్ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ కార్యక్రమాలతో పాటు క్రీడా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేలా నూతన స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చి, ఫోర్త్ సిటీ లో అద్భుతమైన స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. క్రీడలపై ఆసక్తి చూపే యువతీ యువకులను ప్రోత్సహించేందుకు, పతకాలు సాధించిన క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం, ప్రోత్సాహకాలు అందించి ప్రోత్సహిస్తున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ విద్య, వైద్యం, క్రీడా రంగాల్లో తెలంగాణను ప్రపంచ స్థాయిలో ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. సత్తుపల్లి ఇండోర్ స్టేడియం సాధన కోసం పదే పదే కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌ను, వారి సేవలను ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. సత్తుపల్లి నియోజకవర్గం రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిచే మొదటి నియోజకవర్గంగా నిలుస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, సత్తుపల్లి అభివృద్ధికి మంత్రి అందిస్తున్న సహకారం, తోడ్పాటు ఎంతో అమూల్యమని అన్నారు. భవిష్యత్తులోనూ ఆయన నాయకత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి టీ. సునీల్ రెడ్డి, సత్తుపల్లి మునిసిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ పాషా, కమీషనర్ నర్సింహా, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

ఉత్తమ అభ్యర్థి సర్వోత్తమ రెడ్డిని మంచి మెజార్టీతో గెలిపించుకుందాం

రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం వుదయం బ్యూరో అక్టోబర్ 30

సుదీర్ఘ చరిత్ర సుదీర్ఘ పాలన అనుభవం కలిగిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంచి అభ్యర్థులను రంగంలోకి దింపిందని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడే మేధావులను ఎన్నుకోవాలని పట్టభద్రులకు తుమ్మల పిలుపునిచ్చారు. ఖమ్మం నగరం గాంధీచౌక్ సెంటర్లో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రచార కార్యక్రమంలో భాగంగా ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు 3 టౌన్ ఏరియా కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తుమ్మల పాల్గొని మాట్లాడారు. నల్గొండ, వరంగల్,ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి ని పార్టీ గెలిపించుకునేందుకు పార్టీ శ్రేణులు విశేష కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు సర్వోత్తమ రెడ్డి మంచి అభ్యర్థిని ఆయన్ని గెలిపించుకోవాల్సిన అవసరం పట్టభద్రులపై ఉందన్నారు పట్టభద్రులందరూ సకాలంలో ఓటు నమోదు చేయించుకుని సద్వినియోగం చేసుకోవాలని తుమ్మల కోరారు కాంగ్రెస్ పార్టీ శ్రేణులన్నీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు ఓటు నమోదు కార్యక్రమాన్ని కీలకంగా భావించి పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ డిసిసి అధ్యక్షుడు నాగళ్ళ దీపక్ చౌదరి గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా నాయకులు కమ్మర్తపు మురళి సాదు రమేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు గూడెపు నాగరాజు మరియు కాంగ్రెస్ నాయకులు పట్టభద్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సామినేని రామారావు హత్యపై భట్టి విక్రమార్కను నిందిస్తారా? తమ్మినేని వ్యాఖ్యలు దిగజారుడుతనం

- పోలీస్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్
- చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నబోయిన గోపి

చింతకాని అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)

పాతర్లపాడు రైతు నాయకుడు సామినేని రామారావు హత్య కేసులో పోలీసులు నిందితులను అరెస్టు చేసి మిస్టరీని ఛేదిస్తే, దీన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అల్లిన కట్టుకథ అని సీపీఎం నేత తమ్మినేని వీరభద్రం చెప్పడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని చింతకాని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యాదవ్ ధ్వజమెత్తారు. నిప్పులాంటి నిజం ప్రజల కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంటే భట్టిపై నిందలు వేయడం హాస్యాస్పదమన్నారు. "నిప్పుకు చెదలు" ఘటన నుండి నేటి పాతర్లపాడు హత్య వరకు తమ్మినేని చెప్పే ప్రతి మాట అబద్ధాల మూటే కాదా అని ప్రశ్నించారు. సాగర్ జలాలు పారే ఈ ప్రాంతంలో రక్తపుటేరులు పారించింది మీరు కాదా? అని నిలదీశారు.మధిర నియోజకవర్గం భట్టి విక్రమార్క నాయకత్వంలో అభివృద్ధిలో దూసుకుపోతుంటే, సీపీఎంలో ఆధిపత్య పోరు, ఆర్థిక లావాదేవీల కోసం హత్యా రాజకీయాలు చేస్తూ ప్రశాంత పల్లెల్లో రక్తం పారిస్తున్నది మీరు కాదా అని మండిపడ్డారు. నిజం తెలిసినా దానికి మసిపూసి మారేడుకాయ చేసే యత్నంలో భాగంగానే భట్టిపై నిందలు వేస్తున్నారన్నారు.

రామారావు హత్యలో నిజమైన నిందితులను పట్టుకోవాలని భట్టి విక్రమార్క సూచన మేరకే కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిందన్న విషయం అందరికీ తెలుసు అన్నారు.ఈ కేసులో తెరపై వ్యక్తులు కాదు, తెరవెనుక ఉన్న సూత్రధారులు బయటకు రావాల్సి ఉందని, పోలీసు దర్యాప్తు కొనసాగుతున్నందున ఇంతకంటే ఎక్కువ మాట్లాడటం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. ఈ కేసు విషయం తొందరగా తేల్చాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

ప్రమాదంలో గాయపడిన యువకుడికి ముఖ్యమంత్రి సహాయనిధి అండ

ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల అర్బన్ మండలం మోతె గ్రామానికి చెందిన జుంబర్తి రాహుల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి తలకు తీవ్ర గాయం కావడంతో నిమ్స్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స అవసరమైంది ఈ విషయాన్ని స్థానిక నాయకులతో కలిసి జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ దృష్టికి రాహుల్ కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ వెంటనే స్పందించి రాహుల్ కు నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 2 లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసీ మంజూరు చేయించారు మంజూరైన ఎల్ఓసీని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జుంబర్తి రాహుల్ కుటుంబ సభ్యులకు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అందజేశారు ఈ సందర్భంగా రాహుల్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు బీర్పూర్ మండల తుంగూరు గ్రామానికి చెందిన చుంచు మల్లేశం నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స చేసుకునే స్తోమత లేక బాధపడుతూ ఉండగా స్థానిక నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ దృష్టికి విషయాన్ని తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి ద్వారా మల్లేశం చికిత్స నిమిత్తం 2 లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు చేసి శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్లేశం కు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జుంబర్తి శంకర్ కౌన్సిలర్ చీటి లక్ష్మీనారాయణ పీఏసీఎస్ డైరెక్టర్ జుంబర్తి శంకర్ శ్రీనివాస్ రావు అంజన్న కొలగాని సత్యం ఆరుముల్ల శంకర్ బంధ తిరుపతి హరివంశీ హరీష్ సురేష్ రాజయ్య పాల్గొన్నారు

పైపులైన్ లీకేజీలకు మరమ్మతులు.. మంచినీటి సరఫరాకు చర్యలు

ముత్తారం అక్టోబర్ 30(వుదయం ప్రతినిధి):

మండలంలోని ఓడేడు గ్రామ బీసీ కాలనీకి వెళ్లే సురక్షిత మంచినీటి ప్రధాన పైపులైన్‌తో పాటు వార్డుల పరిధిలోని పైపులైన్లకు శుక్రవారం మరమ్మతులు చేపట్టారు.ప్రధాన పైపులైన్‌తో పాటు పలు ప్రాంతాల్లో తలెత్తిన పైపులైన్ సమస్యలను గుర్తించి, వాటిని సరిచేసేందుకు గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి పనులు చేయించారు.మంచినీటి పైపులైన్లలో ఏర్పడిన సమస్యల కారణంగా నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మరమ్మతులు చేపట్టారు.ముఖ్యంగా బీసీ కాలనీ ప్రజలకు సురక్షిత మంచినీరు సక్రమంగా అందేలా ప్రధాన పైపులైన్‌ను పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేయించారు.అలాగే వార్డుల పరిధిలోని పైపులైన్ల సమస్యలను కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేందర్, వార్డు సభ్యులు,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ బియ్యం సరఫరాను ప్రభుత్వ గడువులోగా పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు
- ఖరీఫ్ 2026-27 ధాన్యం కొనుగోలుకు 312 కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- ధాన్యం నిల్వకు అదనపు గోదాములు, సీఏపీ స్థలాలను సిద్ధం చేయాలి

పెద్దపల్లి, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)

ఖరీఫ్ 2025-26, రబీ 2025-26 సీజన్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) బియ్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తిస్థాయిలో సరఫరా చేయాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి. శ్రీరాములు ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని తన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో, రైస్ మిల్లర్లతో ఆయన సమావేశం నిర్వహించి, పెండింగ్ సీఎంఆర్ బియ్యం సరఫరా, ఖరీఫ్ 2026-27 ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై సమీక్షించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి 1,08,400 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం పెండింగ్‌లో ఉందని, ఇప్పటివరకు 63 శాతం మాత్రమే సరఫరా జరిగిందని తెలిపారు. రబీ 2025-26 సీజన్‌కు సంబంధించి 1,19,408 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం పెండింగ్‌లో ఉండగా, ఇప్పటివరకు 56 శాతం మాత్రమే సరఫరా జరిగిందని పేర్కొన్నారు. మిగిలిన సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా తప్పనిసరిగా సరఫరా చేయాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు. సరఫరాలో జాప్యం చేయకుండా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఖరీఫ్ 2026-27 సీజన్‌లో జిల్లాలో 2,15,000 ఎకరాల్లో వరి సాగు చేయగా, 4,96,650 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేసినట్లు తెలిపారు. ఇందులో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ (TGSCSCL) ద్వారా 55 శాతం మేరకు 2,75,316 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 312 కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. నవంబర్ రెండో వారం నుంచి జిల్లాలోని 14 మండలాల్లో ధాన్యం కొనుగోళ్లకు ధాన్యం రాక ప్రారంభం కానున్నందున, అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కేఎన్ఎం 1638 రకం ధాన్యం సుమారు 1.85 లక్షల మెట్రిక్ టన్నుల మేర కొనుగోలుకు వచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేక ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో 9,360 టార్పాలిన్లు అవసరం కాగా, ప్రస్తుతం 5,420 అందుబాటులో ఉన్నాయని, మిగిలిన 3,940 కోసం ఇండెంట్ పెట్టినట్లు తెలిపారు. 624 మాయిశ్చర్ మీటర్లు అవసరం కాగా, 444 అందుబాటులో ఉన్నాయని, మిగిలిన 180 కోసం ఇండెంట్ సమర్పించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా 995 ఎలక్ట్రానిక్ వేయింగ్ స్కేళ్లు అవసరం కాగా, 854 అందుబాటులో ఉన్నాయని, మిగిలిన వాటిని సమకూర్చుకోవాలని సూచించారు. 85.33 లక్షల గన్నీ సంచులు అవసరం కాగా, 52.06 లక్షలు అందుబాటులో ఉన్నాయని, మిగిలిన 33.27 లక్షల సంచుల కోసం ఇండెంట్ పెట్టినట్లు వివరించారు. ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యేలోగా అవసరమైన పరికరాలు, గన్నీ సంచులు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్యాడీ క్లీనర్లు, డ్రైయర్లు, గ్రెయిన్ కాలిపర్లు, హస్క్ రిమూవర్లు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం పరీక్షలు, ధాన్యం తూకం, నాణ్యత పరిశీలనలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.

జిల్లాలో ఎస్‌డబ్ల్యూసీ, ఏఎంసీ, సీడబ్ల్యూసీ, ప్రైవేట్ గోదాములకు సంబంధించి మొత్తం 5,17,700 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఇప్పటికే పూర్తిగా నిండిపోయిందని తెలిపారు. అదనంగా 1,62,500 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేసేందుకు స్థలాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. ధాన్యం నిల్వకు ఇబ్బందులు తలెత్తకుండా అదనపు గోదాముల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఈ నెలాఖరులోగా సీఏపీ (CAP) నిల్వలకు అవసరమైన స్థలాలను కూడా గుర్తించాలని అధికారులను ఆదేశించారు.

ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది, పరికరాలు, రవాణా, నిల్వ సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సూచించారు. సీఎంఆర్ బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలు లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం వహించకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో

జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం ధరల నియంత్రణలో పారదర్శకత పాటించాలి

- అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు
- బియ్యం దుకాణాల్లో నిల్వలు, రికార్డులు తప్పనిసరిగా నిర్వహించాలి
- అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు

పెద్దపల్లి, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)

సన్న బియ్యం ధరల నియంత్రణలో భాగంగా బియ్యం వ్యాపారులు పారదర్శకత పాటించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లోని తన ఛాంబర్‌లో హోల్‌సేల్ బియ్యం వ్యాపారులతో ఆయన సమావేశం నిర్వహించి, బియ్యం ధరలు, నిల్వలు, విక్రయాల నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, ప్రతి బియ్యం దుకాణంలో నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, అన్ని రికార్డులను పారదర్శకంగా, సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బియ్యం కొరత ఉందంటూ ప్రజల్లో ఆందోళన సృష్టించే ప్రయత్నాలు చేయకూడదని స్పష్టం చేశారు. అక్రమంగా బియ్యం నిల్వ చేయడం, కృత్రిమ కొరత సృష్టించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి బియ్యం దుకాణంలో నోటీసు బోర్డు ఏర్పాటు చేసి, విక్రయించే బియ్యం బ్రాండ్లు, రకాలు, వాటి ధరల వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. బియ్యం బస్తాల బరువును కచ్చితంగా పాటించాలని, వినియోగదారులకు నిర్ణీత బరువుకు అనుగుణంగా బియ్యం అందించాలని తెలిపారు. 26 కిలోల బియ్యం బస్తాలో 25 కిలోల బియ్యం మాత్రమే ఉంటున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వ్యాపారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

బియ్యం దుకాణాల్లో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. తనిఖీల్లో రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడం, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడటం, సన్న బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం వంటి ఉల్లంఘనలు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బియ్యం కొరత సృష్టించేందుకు ఎవరూ ప్రయత్నించకూడదని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, బియ్యం దుకాణాల యజమానులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం.. రైతులకు అధికారుల సూచనలు

ఖమ్మంపల్లి రైతు వేదికలో కేతి బచావ్ అభియాన్.. ఎల్‌నినో నేపథ్యంలో ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచన

ముత్తారం అక్టోబర్ 30(వుదయం ప్రతినిధి):

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సాగుభూమి సంరక్షణ కార్యక్రమంలో భాగంగా ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి రైతు వేదికలో కేతి బచావ్ అభియాన్' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు నేల ఆరోగ్య పరిరక్షణ,సమతుల్య ఎరువుల వినియోగం,నీటి వనరుల సంరక్షణ,సుస్థిర పోషక యాజమాన్యం,సహజ వ్యవసాయంపై అవగాహన కల్పించారు.రసాయన ఎరువుల వినియోగాన్ని సమతుల్యం చేసుకుంటూ సహజ ఎరువులను ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులు సూచించారు.భూ సారం పెంపొందించడంతో పాటు నీరు,ఖర్చు సహా వనరులను పొదుపుగా వినియోగించు కోవాలని తెలిపారు.రానున్న ఎల్‌నినో ప్రభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అందుబా టులో ఉన్న నీటి వసతులకు అనుగుణంగా ఆరుతడి పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్,సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.అంజని,కేవీకే రామగిరి ఖిల్లా సీనియర్ శాస్త్రవేత్త వెంకట రమేష్, శాస్త్రవేత్త వినోద్,మండల వ్యవసాయ అధికారి అనూష, వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. శ్రీలేఖ,వివిధ గ్రామాల రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వే పక్కాగా జరగాలి

- ప్రభుత్వ, పట్టా భూముల సరిహద్దులపై క్షేత్రస్థాయి పరిశీలన చేయాలి
- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

వేములవాడ రూరల్, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) :

భూముల రీ సర్వే ప్రక్రియలో ఏమాత్రం పొరపాట్లకు తావులేకుండా ప్రతి భూమి సరిహద్దు, విస్తీర్ణం, సర్వే నంబరు వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూములు, పట్టా భూముల మధ్య హద్దులను స్పష్టంగా గుర్తించి భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా సర్వే నిర్వహించాలని సూచించారు.వేములవాడ రూరల్ మండలం రుద్రవరం గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే పనుల పురోగతి, భూముల గుర్తింపు, సరిహద్దుల నిర్ధారణకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధ్యమానేరు జలాశయానికి సంబంధించిన భూముల సరిహద్దులతో పాటు గ్రామంలోని పట్టా భూములు, ప్రభుత్వ భూముల హద్దులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. రికార్డుల్లో ఉన్న వివరాలను క్షేత్రస్థాయి పరిస్థితులతో సరిపోల్చి, భూముల విస్తీర్ణం, సర్వే నంబర్లు, హద్దులను ఖచ్చితత్వంతో నమోదు చేయాలని స్పష్టం చేశారు.రీ సర్వే ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించి తప్పులు దొర్లకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు సర్వే విధానం, భూముల హద్దుల నిర్ధారణపై ముందుగానే అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. రైతులు ఎలాంటి అపోహలకు గురికాకుండా రీ సర్వే ప్రక్రియలో అధికారులకు సహకరించాలని అదనపు కలెక్టర్ కోరారు.ఈ పరిశీలనలో డీఐ రాజేంద్ర ప్రసాద్, నాయబ్ తహసీల్దార్ లీలారాణి, నీటి పారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్
- ఫామ్ పాండ్లు ఇంకుడు గుంతలు ఎస్టీ సీసీటీ పనులతో భూగర్భ జలాల పెంపు
- వ్యవసాయ ఉత్పాదకతకు చర్యలు చేపట్టాలి

జగిత్యాల అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)

గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ పనులను విస్తృతంగా చేపట్టి భూగర్భ జలాల పెంపుతో పాటు వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు శుక్రవారం గొల్లపెల్లి మండలంలోని అగ్గిమల్ల గంగాదేవి పల్లి గ్రామాల్లో పర్యటించి గ్రామాల్లో చేపడుతున్న నీటి సంరక్షణ పనులు ఫామ్ పాండ్లు ఇంకుడు గుంతలు గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు అలాగే పెగడపెల్లి మండలం నంచర్ల గ్రామంలో ఫామ్ పాండ్ నిర్మాణ పనులను తనిఖీ చేసి పనుల పురోగతిని పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం దృష్ట్యా ప్రతి గ్రామ పంచాయతీలో జలసిరి కార్యక్రమం కింద నీటి సంరక్షణ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు ఫామ్ పాండ్లు ఇంకుడు గుంతలు స్టోన్ ట్రెంచెస్ (ఎస్టి) కాంటూర్ కందకాలు (సీసీటీ) వంటి పనులను అవసరమైన ప్రాంతాల్లో గుర్తించి చేపట్టాలని తెలిపారు వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు భూమి తేమను కాపాడి వ్యవసాయ ఉత్పాదకత పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు వీబిజిరామ్ పథకం కింద రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన పనులను ముందుగానే గుర్తించి గ్రామాల అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు నీటి సంరక్షణ భూసార పరిరక్షణ గ్రామీణ ఆర్థిక అభివృద్ధికి దోహదపడే పనులకు ప్రాధాన్యత నిస్తూ ఉపాధి హామీ నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు ఈ పర్యటనలో డీఆర్‌డీఓ రఘువరన్ ఆర్డీఓ మధుసూదన్ ఈఈ డీఈ రెండు మండలాల ఎంపీడీఓలు పీఆర్‌ఏఈలు ఏపీఓలు ఉపాధి హామీ పథకం సిబ్బంది వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అందరికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం అసాధ్యం

మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి ప్రోత్సాహం

జగిత్యాల అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)

అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాదని స్వయం ఉపాధికి ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ సూచించారు ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం ద్వారా 50 వేల చొప్పున చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల రూరల్ మండలం పొలాస నర్సింగ పూర్ గ్రామాలకు చెందిన ముస్లిం మైనారిటీ మహిళలకు ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం 2025–26 స్వయం ఉపాధి కల్పన నిమిత్తం మంజూరైన చెక్కులను జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ గారు అందజేశారు ఈ సందర్భంగా పొలాసకు చెందిన యండి సైమా సమీర్ రహీమా బేగం ఖాజా మొహినోద్దీన్ నర్సింగపూర్ గ్రామానికి చెందిన అఫ్రీనా బేగం యం డి భాషా లకు ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చొప్పున చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు మైనారిటీ మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేలా తెలంగాణ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలిపారు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు స్వయం ఉపాధి రంగంలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు సంపన్న దేశాలలో సైతం ప్రభుత్వం అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వలేదని స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించుకోవాలని ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు

మహిళా సాధికారికత ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు రాష్ట్ర ప్రభుత్వం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్ సెటి ద్వారా మహిళలకు శిక్షణ ఇచ్చే కార్యక్రమం చేపట్టిందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య ఎంపీడీవో రమాదేవి సర్పంచ్ మీల్కూరి శంకర్ మాజీ జెడ్పీటీసీ పెండెం రాములు నాయకులు శ్రీరాం భిక్షపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముఖీద్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నల్లబ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయుల నిరసన

ముత్తారం అక్టోబర్ 30(వుదయం ప్రతినిధి):

తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆదర్శ పాఠశాల జాయింట్ యాక్షన్ కమిటీ (ఎస్‌జేఏసీ) డిమాండ్ చేసింది.ఎస్‌జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఐదు రోజుల ఉద్యమ కార్యాచరణలో భాగంగా శుక్రవారం ధర్యాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేపట్టారు.మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులంతా నల్లబ్యాడ్జీలు ధరించి తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా నెలవారీ వేతనాలు చెల్లించాలని కోరారు.విధి నిర్వహణలో ఉండగా మరణించిన ఉపాధ్యాయుల అర్హులైన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు కల్పించాలని,సర్వీస్ నిబంధనల ప్రకారం పదోన్నతులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

అలాగే అర్హులైన టీజీటీ ఉపాధ్యాయులకు నిబంధనల ప్రకారం నోషనల్ ప్రయోజనాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యలను ప్రభుత్వం ఇకనైనా గుర్తించి తక్షణమే పరిష్కరించాలని కోరారు.ఎస్‌జేఏసీ ప్రకటించిన ఐదు రోజుల ఉద్యమ కార్యాచరణలో భాగంగా రానున్న రోజుల్లో మండల,జిల్లా స్థాయిలతో పాటు ప్రజాప్రతినిధుల వద్ద కూడా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఉపాధ్యాయులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ధర్యాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

యాసంగి సీజన్‌లో పంటల వైవిధ్యీకరణతో కూడిన ఆరుతడి పంటలు, తేమ సంరక్షణ చర్యలు చేపట్టాలి

పెద్దపల్లి జిల్లా రైతులకు రైతు విజ్ఞాన కేంద్రం సూచనలు

పెద్దపల్లి, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)

రబీ సీజన్‌లో పెద్దపల్లి జిల్లాలో సాగునీటి లభ్యత, నేలలోని తేమ, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల వైవిధ్యీకరణ (Crop Diversification) చేపట్టాలని, అందుబాటులో ఉన్న తేమను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు తేమ సంరక్షణ చర్యలు పాటించాలని రైతు విజ్ఞాన కేంద్రం, పెద్దపల్లి శాస్త్రవేత్త, సమన్వయకర్త, ఎల్‌నినో జిల్లా నోడల్ అధికారి డా. ఓదెల సంపత్ సూచించారు.

Elnino పరిస్థితి నేపథ్యంలో యాసంగి సీజన్ లో వరికి ప్రత్యామ్నాయంగా జొన్న, మొక్కజొన్న, శనగ, పెసర, మినుము, వేరుశనగ, నువ్వులు, కంది తదితర స్వల్పకాలిక వంగడాలను సాగునీటి లభ్యత, నేల పరిస్థితులకు అనుగుణంగా ఎంపిక చేసుకోవాలని తెలిపారు.

పప్పుధాన్యాలు, నూనెగింజల సాగు ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు నేల సారాన్ని మెరుగుపరచుకోవచ్చని పేర్కొన్నారు.

1.పొలంలో పంట అవశేషాలను కాల్చకుండా మల్చింగ్‌గా ఉపయోగించడం ద్వారా నేల తేమ ఆవిరైపోకుండా కాపాడాలి.

2.అవసరానికి అనుగుణంగా అంతర కృషి, కలుపు నివారణ చేపట్టి నేలలోని తేమ పోటీని తగ్గించాలి.

3.తక్కువ నీటితో అధిక విస్తీర్ణంలో సాగు చేయడానికి స్ప్రింక్లర్, డ్రిప్ వంటి సూక్ష్మ నీటి పారుదల పద్ధతులను వీలైన చోట్ల వినియోగించాలి.

4.పంటను సాగు చేసే ముందు నేల తేమ మరియు నీటి లభ్యతను అంచనా వేసి పంట ఎంపిక చేసుకోవాలి.

5.తక్కువ వ్యవధి, తక్కువ నీటి అవసరం కలిగిన పంట రకాలకు ప్రాధాన్యత ఇవ్వాలి.

ప్రస్తుతం వాతావరణంలో అనిశ్చిత పరిస్థితులు, వర్షపాతం మార్పులు, నీటి లభ్యతలో వ్యత్యాసాలను దృష్టిలో ఉంచుకుని రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సాగు ప్రమాదాలను తగ్గించుకోవచ్చని డా. సంపత్ తెలిపారు.

రైతులు తమ గ్రామంలోని వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు మరియు రైతు విజ్ఞాన కేంద్రం, పెద్దపల్లిను సంప్రదించి తమ ప్రాంతానికి అనువైన రబీ పంటలు, విత్తనాలు, ఎరువుల యాజమాన్యం, నీటి నిర్వహణపై సాంకేతిక సలహాలు పొందాలని ఆయన సూచించారు.

పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమాన్ని వీక్షించిన రైతులు

మైదంబండ,ఖమ్మంపల్లి రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం

ముత్తారం అక్టోబర్ 30(వుదయం ప్రతినిధి):

మండలంలోని మైదంబండ,ఖమ్మంపల్లి రైతు వేదికల్లో పీఎం కిసాన్ 24వ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా నిర్వహించారు.రెండు రైతు వేదికల్లోనూ రైతులు పాల్గొని ప్రధానమంత్రి సందేశాన్ని వీక్షించారు.నిధుల విడుదల కార్యక్రమ వివరాలను తెలుసుకున్నారు. ఖమ్మంపల్లి రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్,సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.అంజని,కేవీకే సీనియర్ శాస్త్రవేత్త వెంకట రమేష్,శాస్త్రవేత్త వినోద్ కుమార్,మండల వ్యవసాయ అధికారి జె. అనూష,వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్.శ్రీలేఖ పాల్గొన్నారు.మైదంబండలో మాజీ ఎంపీపీ లక్కారం సర్పంచ్ అత్తె చంద్రమౌళి, హరిపురం సర్పంచ్ మెంగని సమత తిరుపతి తోపాటు వివిధ గ్రామాల రైతులు తదితరులు కార్యక్రమాన్ని వీక్షించారు.

విద్యార్థులకు విద్యా మెటీరియల్ అందజేత

తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు

మెట్ పల్లి అక్టోబర్ 30 (వుదయం విలేకరి)

మెట్పల్లి పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు సబ్ ఇన్స్పెక్టర్ కానిస్టేబుల్ పోస్టులకు ప్రిపేర్ అవుతున్న విషయాన్ని స్థానిక నాయకులు తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావుకు తెలియజేయగా మెట్పల్లి పట్టణంలో గల జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్లో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి స్థానిక నాయకులతో కలిసి వారికి అవసరం ఉన్న మెటీరియల్ లను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కష్టపడి సాధన చేస్తే అనుకున్నది సాధించవచ్చునని కావున ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా ముందుకు సాగాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల హక్కులను కాలరాస్తే ఊరుకోం

- ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి
- బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష

పెద్దపల్లి,అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)

నేషనల్ హెల్త్ మిషన్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలో గత 18 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్న ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల ధర్నా శిబిరాన్ని శుక్రవారం ఆమె సందర్శించి సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష మాట్లాడుతూ ప్రజారోగ్యం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వైద్య సిబ్బంది పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయమన్నారు.ఇతర రాష్ట్రాల్లో మహిళా ఉద్యోగులకు ప్రత్యేక సెలవులు ఇస్తుంటే,ఇక్కడ పనిచేస్తున్న మహిళా సిబ్బందికి చట్టబద్ధంగా రావాల్సిన 180 రోజుల ప్రసూతి సెలవులను కూడా నిరాకరించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ప్రచారాలు,సమ్మిట్ల పేరిట పత్రికా ప్రకటనల కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 17 వేల మంది ఎన్‌హెచ్ఎం సిబ్బందికి ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించడానికి మాత్రం వెనకడుగు వేస్తోందని విమర్శించారు. హర్యానా,రాజస్థాన్,పంజాబ్ వంటి రాష్ట్రాల్లో ఎన్‌హెచ్ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తుంటే, తెలంగాణలో మాత్రం ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగులను ఔట్‌సోర్సింగ్ లోకి నెట్టి వారి హక్కులను కాలరాయాలని చూస్తున్నారని మండిపడ్డారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు,మంత్రులు వెంటనే స్పందించి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఎన్‌హెచ్ఎం కార్మికులు ఎవరి బెదిరింపులకూ భయపడాల్సిన అవసరం లేదని,వారి న్యాయమైన పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని,రాబోయే అసెంబ్లీ సమావేశాల్లోనూ ఈ సమస్యపై గళమెత్తుతామని దాసరి ఉష స్పష్టం చేశారు.

నవంబర్ 1న ధన్వాడ, మంథనిలో గణపతి సచ్చిదానంద స్వామీజీ పర్యటన

దత్తాత్రేయ ఆలయాల్లో ఆశీర్వచనం.. గోడపత్రిక ఆవిష్కరించిన చొప్పరి సదానందం

ముత్తారం,అక్టోబర్ 30 (ఉదయం ప్రతినిధి):

ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ నవంబర్ 1న ధన్వాడ, మంథని ప్రాంతాల్లో పర్యటించనున్నారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆహ్వానం మేరకు ఉదయం 9 గంటలకు ధన్వాడలో,మధ్యాహ్నం 2 గంటలకు మంథనిలోని దత్తాత్రేయ స్వామి ఆలయాలను సందర్శించి భక్తులకు ఆశీర్వచనం,అనుగ్రహ భాషణం అందించనున్నారు.స్వామీజీ పర్యటనకు సంబంధించిన గోడపత్రికను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, ముత్తారం మండల మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామీజీ రాక ధన్వాడ,మంథని ప్రాంత ప్రజలకు మహాభాగ్యమని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఆశీర్వచనాలు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు పెగడ తిరుమల కుమార్,రాపెల్లి రాజయ్య, ఉప సర్పంచ్ సింగనవేన సదయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్,గ్రామశాఖ అధ్యక్షుడు కోల విజయ్,వార్డు సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి టోర్నమెంట్ సెలక్షన్స్‌ను ప్రారంభించిన

ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల పట్టణ ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల నిర్వహిస్తున్న పీఎంశ్రీ జగిత్యాల జిల్లా స్థాయి టోర్నమెంట్ సెలెక్షన్స్ బాలురు బాలికల విభాగాల్లో క్రీడా పోటీలను జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడాకారులను అభినందించి క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో డీఈఓ రాము కౌన్సిలర్లు చీటి లక్ష్మీనారాయణ కూతురు రాజేష్ పిట్ట ధర్మరాజు ఎస్ జి ఎఫ్ సెక్రటరీ చక్రధర్ రావు నోడల్ అధికారి శ్రీనివాస్ వేణు భాస్కర్ నాయకులు ములసపు మహేష్ సర్పంచులు అరుణ శేఖర్ రాజు రమేష్ నాయకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి మండలం ఈసాలాతక్కలపల్లి గ్రామం లో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ మొక్క నాటి ప్రారంభించిన రామగుండం శాసనసభ్యులు..రాజ్ ఠాకూర్ మాకాన్ సింగ్

పెద్దపల్లి, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఈసాలతక్కళ్లపల్లి గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో 35 ఎకరాల్లో చేపట్టిన ఆయిల్‌పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని రామగుండం శాసనసభ్యులు శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు ఆయిల్‌పామ్ మొక్కను నాటి ప్రారంభించారు. అనంతరం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్‌పామ్ సాగు, ఎల్‌నినో పరిస్థితుల్లో నీటి సంరక్షణ, పంటల వైవిధ్యీకరణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యాంప్రసాద్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే అవకాశం ఉన్న నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. బిందు సేద్యం (డ్రిప్), తుంపర సేద్యం (స్ప్రింక్లర్) పద్ధతులను వినియోగించి ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు వ్యవసాయ కుంటలు (ఫామ్ పాండ్స్), ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. "నీటిని ఆదా చేద్దాం పంటలను కాపాడుకుందాం రైతు ఆదాయాన్ని పెంచుదాం" అనే లక్ష్యంతో వరి సాగుకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగయ్యే కూరగాయలు, ఆయిల్‌పామ్ వంటి పంటలను ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు.

అలాగే ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్‌పామ్ సాగు, సూక్ష్మ సేద్య పరికరాలు, ఇతర ఉద్యాన పంటలకు అందిస్తున్న రాయితీలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గౌరవ రామగుండం ఎమ్మెల్యే శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ, రాబోయే యాసంగి (రబీ) సీజన్‌లో ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగును చేపట్టవద్దని విజ్ఞప్తి చేశారు.

నీటి వనరులను కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని, అవసరమైతే భూములను తాత్కాలికంగా ఖాళీగా ఉంచుకోవాలని లేదా తక్కువ నీరు అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. భవిష్యత్తు నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని రైతులు బాధ్యతాయుతంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామగుండం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ గాలిపెల్లి తిరుపతి, స్థానిక సర్పంచులు, పాలకుర్తి తహసీల్దార్ శ్రీ కోటేశ్వర్ గారు, ఎంపీడీవో శ్రీ రమేష్ గారు, సిఐ వై కృష్ణ కుమార్, వ్యవసాయ అధికారి శ్రీ ప్రమోద్ , ఉద్యాన అధికారి శ్రీమతి జ్యోతి , తిరుమల ఆయిల్‌కెమ్ కంపెనీ సీఈవో శ్రీ కేశు కళ్యాణ్‌కర్ , హెచ్ ఓ బి రాము, ఏ.ఈ.ఓ కే .శ్రీకాంత్, ప్లాంటేషన్ ఆఫీసర్ T.ప్రశాంత్ , జైన్ డ్రిప్ అధికారులు ఏ.రాజు , టీ. మునిధర్ మరియుబ్ అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

వేములవాడకు అభివృద్ధి ఊపు

- 38 అంశాలకు పాలకవర్గం ఆమోదం
- రూ.250 కోట్లతో రాజన్న ఆలయ పనులు రోడ్లు, డ్రైనేజీలు, సుందరీకరణకు ప్రాధాన్యం
- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) :

వేములవాడ పట్టణ అభివృద్ధికి మరింత ఊతమిచ్చేలా మున్సిపల్ పాలకవర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది,ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం, వార్డుల వారీగా అభివృద్ధి పనులు చేపట్టడమే లక్ష్యంగా నిర్వహించిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో 38 ఎజెండా అంశాలకు ఏకగ్రీవంగా ఆమోదం లభించింది. చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పట్టణ ప్రగతి, పండుగల నిర్వహణ, రహదారులు, డ్రైనేజీలు, సుందరీకరణ తదితర అంశాలపై చర్చించారు.

అభివృద్ధి పనులకు ప్రాధాన్యం...

పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను చైర్మన్ వివరించారు. రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ.250 కోట్లతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆలయ ప్రధాన రహదారిని రూ.6.50 కోట్లతో బీటీ రోడ్డుగా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణ సుందరీకరణలో భాగంగా రూ.1.40 కోట్లతో ఎంట్రన్స్ టవర్లు, హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో రూ.4.20 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు నిధులు సమకూరాయని వివరించారు.బతుకమ్మ, దసరా ఉత్సవాల నిర్వహణపై వస్తున్న విమర్శలకు చైర్మన్ స్పందించారు. పట్టణ మహిళలు, ప్రజలు పండుగలను ఆనందోత్సాహాలతో జరుపుకునేలా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. గత పాలకవర్గ హయాంలో బతుకమ్మ వేడుకలకు రూ.12 లక్షల నుంచి రూ.32 లక్షలు, ఆ తర్వాత రూ.34 లక్షల వరకు ఖర్చు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఈసారి కూడా ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు వ్యయం చేసినట్లు తెలిపారు. ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించడాన్ని కొందరు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. వినాయక చవితి, బతుకమ్మ, దసరా వేడుకలను ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించామని పేర్కొన్నారు.

విమర్శలకు అభివృద్ధితోనే సమాధానం..

తమ పాలకవర్గానికి అనుభవం లేదంటూ చేస్తున్న విమర్శలకు అభివృద్ధి పనుల ద్వారానే సమాధానం చెబుతామని పుల్కం రాజు అన్నారు. గత ఐదేళ్ల పాలనలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినీతి, అక్రమాలను ఆధారాలతో సహా ప్రజల ముందుంచుతామని పేర్కొన్నారు. ప్రతి నెలా సర్వసభ్య సమావేశాలు నిర్వహిస్తూ కౌన్సిలర్లు, అధికారులు, ఎమ్మెల్యే సమన్వయంతో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. పారదర్శక పాలన అందించడమే తమ లక్ష్యమన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కమిషనర్ లోకేష్, మేనేజర్ సంపత్ రెడ్డి, టీపీవో అభినవ్, టీఓ అన్వేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుకుమార్, ఆర్ఐ రాజేందర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సాగుకు భరోసా.. రైతుకు అండ

- నూకలమర్రిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
- ఎల్‌నినోపై ముందస్తు ప్రణాళికలు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది

వేములవాడ, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) :

రైతులకు నాణ్యమైన విద్యుత్, సాగునీరు అందించడంతో పాటు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ ప్రాంతం నూకలమర్రి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర చెల్లిస్తామని, ధాన్యంలో తేమ శాతం 17కుస చేరిన వెంటనే కొనుగోళ్లు చేపట్టేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలు ఐకేపీ కొనుగోలు కేంద్రాలను సమర్థంగా నిర్వహిస్తూ రైతులకు సేవలందిస్తున్నాయని అభినందించారు,రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 25.25 లక్షల రైతు కుటుంబాలకు రూ.20,650 కోట్ల పంట రుణమాఫీ చేసినట్లు వివరించారు,వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నియోజకవర్గంలో 17 ప్రాంతాల్లో 33/11 కేవీ సబ్‌స్టేషన్లు మంజూరు చేయించామని ఆది శ్రీనివాస్ తెలిపారు. నూకలమర్రికి కూడా సబ్‌స్టేషన్ మంజూరైందని, కొత్తగా 220 కేవీ, 132/33 కేవీ సబ్‌స్టేషన్లకు అనుమతులు లభించాయని పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, కాలువల నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని, కూడేలు మక్క కాలువల భూసేకరణకు సుమారు రూ.80 కోట్లు మంజూరైనట్లు తెలిపారు.



ఎల్‌నినోపై ముందస్తు చర్యలు..

ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్న నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తోందని చెప్పారు. రైతు వేదికల ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటల వైపు రైతులు దృష్టి సారించాలని సూచించారు. నీటి వృథాను అరికట్టడంతో పాటు పంటకుంటలు, నీటి సంరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టనున్నట్లు వెల్లడించారు. అటవీ ప్రాంతాల్లోని సహజ నీటి వనరులను సంరక్షించడం ద్వారా భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తాగు, సాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు కార్యాచరణతో ముందుకు సాగుతోందని, రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు.

వుదయం

రెమిడియేషన్, ఖాన్ అకాడమీ, ఎఫ్.ఎల్.ఎన్. తరగతులను నిరంతరం పర్యవేక్షించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- విద్యార్థుల్లో వినడం, మాట్లాడడం, చదవడం, సృజనాత్మకంగా రాయడం వంటి భాషా నైపుణ్యాలను పెంపొందించాలిఖాన్ అకాడమీలో విద్యార్థుల రిజిస్ట్రేషన్, అభ్యసన ఫలితాలపై నిరంతర పర్యవేక్షణ
- 7 మండలాల ఎం.ఈ.ఓలు, ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ

పెద్దపల్లి, (గోదావరిఖని) అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)

పాఠశాలల్లో నిర్వహిస్తున్న రెమిడియేషన్ తరగతులు, ఖాన్ అకాడమీ పాఠాలు, ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమాలను మండల విద్యాధికారులు (ఎం.ఈ.ఓలు), ప్రధానోపాధ్యాయులు (హెచ్.ఎం.లు) నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. శుక్రవారం గోదావరిఖనిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏడు మండలాల మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. తెలుగు, ఆంగ్లం, గణితం సబ్జెక్టుల్లో నిర్వహిస్తున్న రెమిడియేషన్ తరగతుల పురోగతిని నిరంతరం సమీక్షించాలని, ఖాన్ అకాడమీలో విద్యార్థుల రిజిస్ట్రేషన్, అభ్యసన ఫలితాలు, ఇతర పరిపాలనా అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఉపాధ్యాయులు తరగతి గదిలో ఫెసిలిటేటర్లుగా వ్యవహరించాలని, విద్యార్థులు నేర్చుకున్న విషయాలను వారే స్వయంగా మాట్లాడేలా ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థులు కేవలం వినేవారిగా కాకుండా, నేర్చుకున్న అంశాలను అర్థం చేసుకొని స్వయంగా వ్యక్తీకరించేలా బోధనా పద్ధతులు ఉండాలని సూచించారు. వద్యార్థుల్లో భాషా నైపుణ్యాలైన వినడం, మాట్లాడడం, చదవడం, సృజనాత్మకంగా రాయడం వంటి సామర్థ్యాలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని గుర్తించి, అవసరమైన అదనపు బోధన అందించడం ద్వారా విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని సూచించారు. అనంతరం మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు తమ తమ పాఠశాలల్లో విద్యార్థుల అభివృద్ధి, అభ్యసన ప్రగతికి సంబంధించిన అంశాలపై చర్చించారు. పాఠశాలల తనిఖీల వివరాలను సమీక్షించారు. ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం పురోగతి, ఏ బుక్ ఆన్ డిజిటల్ అంశాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జి. శారద, ఏ.ఎం.ఓ. డా. పి.ఎం. షేక్, రామగుండం మండల విద్యాధికారి మల్లేశం, అంతర్గాం, పాలకుర్తి, కమాన్‌పూర్, మంథని, రామగిరి, ముత్తారం మండలాల విద్యాధికారులు, ఆలోకిట్ ప్రతినిధులు ప్రమోద్, సమీద్, స్కూల్స్ ఇన్‌స్పెక్షన్ టీమ్ లీడర్ సి.హెచ్. ఆగయ్య, డి.ఆర్.పి.లు గడ్డం జగదీశ్వర్, కృష్ణమోహన్, జె. శ్రీనివాస్, ఏ. శ్రీనివాస్, రమేష్, మంజుల, జ్యోతి, రవి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీల్లో 15 రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పట్టణాల్లో ఎక్కడా చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, రోడ్లపై మురుగునీటి నిల్వలు ఉండకూడదు
- సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
- నీటి వృథాను అరికట్టాలి.. వృథా చేసేవారికి జరిమానాలు విధించాలి
- రానున్న రెండు నెలల్లో మున్సిపాలిటీల్లో పన్నుల వసూళ్లు పెంచాలి
- TUFIDC, ఇతర గ్రాంట్ల కింద చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

పెద్దపల్లి, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)

పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపాలిటీల పరిధిలో రానున్న 15 రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించి పట్టణాల్లో సంపూర్ణ పారిశుధ్యం సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం అనంతరం పట్టణాల్లో ఎక్కడా ప్లాస్టిక్ కవర్లు, చెత్తాచెదారం, రోడ్లపై మురుగునీటి నిల్వలు కనిపించకూడదని స్పష్టం చేశారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపాలిటీల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలోని అన్ని వార్డుల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ రోడ్లపై మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రానున్న 15 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి పెద్దపల్లి, సుల్తానాబాద్ పట్టణాల్లో పారిశుధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. రోడ్లు, వీధులు, కాలనీలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త పేరుకుపోకుండా చూడాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిస్థాయిలో తొలగించాలని తెలిపారు. డ్రైనేజీల్లో పూడిక తొలగించి మురుగునీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక డ్రైవ్ అనంతరం పట్టణాల్లో సంపూర్ణ పరిశుభ్రత కనిపించాలని ఆదేశించారు.సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రానున్న రోజుల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నీటి వృథాను తక్షణమే అరికట్టాలని ఆదేశించారు. పెద్దపల్లి, సుల్తానాబాద్ పట్టణాల్లో నీటి సరఫరా పైప్‌లైన్ల లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని, నీటి వృథా నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. నీటిని వృథా చేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని తెలిపారు. రానున్న రెండు నెలల్లో మున్సిపాలిటీల పరిధిలో పన్నుల వసూళ్లను గణనీయంగా పెంచాలని ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పన్నుల వసూళ్లు చేపట్టాలని, వసూళ్ల పురోగతిని నిరంతరం సమీక్షించాలని సూచించారు.

పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా అనధికార నిర్మాణాలు జరగకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని తెలిపారు.

TUFIDC నిధులతో పాటు ఇతర గ్రాంట్ల కింద ప్రతిపాదించిన అన్ని అభివృద్ధి పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, పనుల్లో జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలోని డంప్ యార్డుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. చెత్త సేకరణ, తరలింపు, నిర్వహణ ప్రక్రియలను పకడ్బందీగా చేపట్టాలని, డంప్ యార్డుల పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతకు భంగం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, రమేష్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమమే ప్రధాన లక్ష్యం

ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల పట్టణ తీన్ ఖని దగ్గర 75 లక్షలతో చేపట్టనున్న ఉర్దూ ఘర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి 63 మంది ముస్లిం ఆడబిడ్డలకు షాది ముభారక్ పథకం ద్వారా మంజూరైన 63 లక్షల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో 235 కోట్ల తో 400 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని 200 కోట్ల తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు మంత్రులతో కలిసి శంకుస్థాపన చేయటం జరిగిందని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేసినా వసతులు కొంత ఇబ్బంది ఉండగా

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయటం జరిగిందన్నారు 2600 మంది విద్యార్థులకు నాణ్యమైన వైద్య సదుపాయాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల మౌలిక సదుపాయాలు కల్పన కోసం కృషి చేస్తున్నామన్నారు అర్బన్ హౌసింగ్ కాలని లో మజీద్ కి సైతం స్థలం కేటాయించడం జరిగిందని నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు కుల మత భేదం లేకుండా అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తున్నామన్నారు జగిత్యాల ఖిల్లా లో 40 లక్షల నిధులు మంజూరు అయ్యాయని అభివృద్ధి పనులకు త్వరలో భూమిపూజ చేయటం జరుగుతుందన్నారు జగిత్యాల ప్రజల సహకారం తో మరింత అభివృద్ధి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఈ రహమాన్ఈఈ లక్ష్మణ్ రావు డిఈ మిలింద్ తహసీల్దార్ రాంమ్మోహన్ మున్సిపల్ వైస్ చైర్మన్

జీనత్ పర్వీన్ మున్నా మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు సతీష్‌కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,ముజీబ్ కౌన్సిలర్ లు పంబాల సుజాత రాము అనీస్ కుతిజా (ఆహమ్మద్) కమాళోద్దీన్ కొండ అరుణ బడుగు పద్మ రాజేందర్ ఆయుబ్ ఖాన్ రజియుద్దీన్ అన్సారీ క్యాదసు నవీన్ మమతా రామకృష్ణ రెడ్డి షాహిన్ బేగం అఫ్రోజ్ రాగుల ప్రదీప్ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యకులు మన్సూర్ ఎంఐ ఎం జిల్లా అధ్యక్షులు మోసిన్ ఖాజిమ్ అలీ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసరి అనిల్ ఎంఐఎం పట్టణ అధ్యక్షులు సుమేర్ మైనార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

క్రికెట్‌లో సిరిసిల్ల పోలీసుల సత్తా

- రాజన్న జోన్ పోటీల్లో రన్నరప్‌గా జట్టు
- క్రీడాకారులను అభినందించిన ఎస్పీ

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) :

రాజన్న జోనల్ స్థాయి క్రికెట్ పోటీల్లో సిరిసిల్ల జిల్లా పోలీస్ జట్టు ప్రతిభ చాటింది. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రెండు రోజులపాటు నిర్వహించిన పోటీల్లో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుని రన్నరప్‌గా నిలిచింది.గురువారం జరిగిన ఫైనల్ పోరులో ఆర్ఐ ఆధ్వర్యంలో బరిలోకి దిగిన సిరిసిల్ల జట్టు అద్భుత ఆటతీరుతో ప్రత్యర్థికి గట్టి పోటీనిచ్చింది. చివరకు రన్నరప్ స్థానంతో సరిపెట్టుకుంది.ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మహేష్ బి.గితే జట్టు సభ్యులను అభినందించారు. క్రీడలు పోలీసు సిబ్బందిలో శారీరక దృఢత్వంతోపాటు క్రమశిక్షణ, సమిష్టి కృషి, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఇదే ఉత్సాహంతో రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ చాటి జిల్లా పోలీస్ శాఖకు గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు మధుకర్, సురేష్, రమేష్, ఆర్ఎస్ఐలు దిలీప్, శ్రీనివాస్, క్రికెట్ జట్టు సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు

ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల పట్టణ వివేకానంద మినీ స్టేడియంలో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కరాటే టోర్నమెంట్ సెలక్షన్స్ 2026–27 కరాటే పోటీలకు జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ విచ్చేసి విజేతలకు బహుమతులు మెడల్స్ ప్రదానం చేసి క్రీడాకారులను అభినందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయన్నారు జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర జాతీయ స్థాయిలో పాల్గొని జగిత్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు ఆకాంక్షించారు సమయం అందరికీ సమానంగా ఉంటుందని దాన్ని సద్వినియోగం చేసుకున్న వారికి ఉత్తమ ఫలితాలు పొందుతారన్నారు రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధి కి కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అరవ లక్ష్మి టెక్నికల్ శ్రీను బాబు కరాటే ప్రధాన కార్యదర్శి అరుముల్ల పవన్ ఎస్ జి ఎఫ్ కార్యదర్శి చక్రధర్ రావు అబ్బర్వార్ సత్యనారాయ శ్రీనివాస్ రచ్చ శ్రీనివాస్ , ములసపు మహేష్ నల్ల నవీన్ సంతోష్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీసూర్య ధన్వంతరి ధనలక్ష్మి సహిత దేవాలయంలోకుంకుమ పూజలు

- ఆశ్వీయుజ మాసం పంచమి ప్రత్యేక కుంకుమ పూజలు
- అమ్మ వారికి ముడుపు సమర్పణ

కోరుట్ల అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి ధనలక్ష్మి సహిత దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ 30 10 2026, ఆశ్వీయుజ మాసం శుక్రవారం పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మాతలు పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక కుంకుమార్చన లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేపట్టారు పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ప్రసాదం తాంబూలం ఆలయ పూజారి ఆశీర్వచనంతో అందజేశారు అనంతరం భక్తులు అమ్మ వారికి ముడుపులు కట్టారుఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్ మహిళా సభ్యులు వడ్లగట్ట స్వాతి అన్నపూర్ణ వనజ జ్యోతి లక్ష్మి మంగ మనీష సుప్రజా గంగమ్మ అర్చకులు శ్రీహరి భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అపోహలు వీడండి.. ప్రాణదాతలుగా నిలవండి: డీసీపీ రామ్‌రెడ్డి

పెద్దపల్లి, (సుల్తానాబాద్) అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)

రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ముగ్గురి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్ రెడ్డి అన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం సుల్తానాబాద్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక ఎస్వీఆర్ గార్డెన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డీసీపీ భూక్య రామ్ రెడ్డి, ఏసీపీ గజ్జి కృష్ణ మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సకాలంలో రక్తాన్ని అందించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు.రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి హాని ఉండదని,దానం చేసిన రక్తాన్ని శరీరం తిరిగి ఉత్పత్తి చేసుకుంటుందని వివరించారు. రక్తదానంపై అపోహలు వీడి యువతతో పాటు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానంలో భాగస్వాములు కావాలని సూచించారు.

రానున్న రోజుల్లో సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలో సుమారు వెయ్యి మంది రక్తదాతలను గుర్తించి, వారిని స్వచ్ఛంద రక్తదానానికి ప్రోత్సహించేలా సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని డీసీపీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పొన్నమనేని రంజిత్ రావు, ఎస్ఐలు చంద్రకుమార్, మధుకర్, సుధాకర్, రెడ్‌క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ సభ్యులు, పోలీసు సిబ్బంది, పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

అధికారుల అలసత్వం.. అంధకారంలో హరిపురం!

కొత్త డీటీఆర్ మంజూరైనా ఏర్పాటు చేయని వైనం

ముత్తారం అక్టోబర్ 30(వుదయం ప్రతినిధి):

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ముత్తారం మండలం హరిపురం గ్రామంలో వీధి దీపాలు కాలిపోయాయి.గురువారం రాత్రి సింగిల్ ఫేజ్ డీటీఆర్ వద్ద ఎల్‌టీ కేబుల్ తెగి వీధి దీపాల వైరుకు తాకడంతో ప్రధాన రహదారితో పాటు నాలుగు,ఐదో వార్డుల్లోని వీధి దీపాలు,బస్టాండ్ వద్ద ఐమాక్స్ లైట్లు దెబ్బతిన్నాయి.గత ఆరు నెలలుగా సింగిల్ ఫేజ్ డీటీఆర్‌పై అధిక లోడ్ సమస్య ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.మరోచోట కొత్త డీటీఆర్ ఏర్పాటు చేయాలని కోరగా మంజూరైనా ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి కొత్త డీటీఆర్ ఏర్పాటు చేసి, దెబ్బతిన్న లైట్లను పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

తహసీల్దార్ అంజయ్య

ముత్తారం అక్టోబర్ 30(వుదయం ప్రతినిధి):

మండలంలోని మైదంబండ గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవాన్ని తహసీల్దార్ అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో పౌర హక్కుల ప్రాధాన్యత, వాటి పరిరక్షణ, సామాజిక సమానత్వంపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ అంజయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు,గౌరవప్రదమైన జీవనం కల్పించిందని తెలిపారు.కులం, మతం,ప్రాంతం,వర్ణం అనే తేడాలు లేకుండా ప్రతి ఒక్కరూ సమానత్వ భావనతో జీవించాలని సూచించారు.రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవడంతో పాటు వాటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.సమాజంలో అంటరానితనం, కులవివక్ష,సామాజిక అసమానతలకు తావులేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని, ఎవరైనా వివక్షకు గురిచేసినా,హక్కులకు భంగం కలిగించినా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి పౌరులందరి భాగస్వామ్యం అవసరమని తెలిపారు.హక్కులను పొందడంతో పాటు సమాజం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించడం కూడా ప్రతి పౌరుడి కర్తవ్యమన్నారు.గ్రామాల్లో సామాజిక ఐక్యత, సోదరభావం, పరస్పర గౌరవం పెంపొందినప్పుడే సమసమాజ స్థాపన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ అంజయ్య సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బియ్యని శివకుమార్,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజబాబు, జిపిఓ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి ఫాయాజ్ , రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురిలో పారిశుద్ధ్య కార్మికుల రక్షణకు పెద్దపీట

- కార్మికుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత

సేఫ్టీ కిట్లు,యూనిఫార్మ్‌లను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి

ధర్మపురి,అక్టోబర్30(వుదయం ప్రతినిధి):

పట్టణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు ధర్మపురి పుర పాలక సంఘం ప్రత్యేక చర్యలు చేపట్టింది. విధి నిర్వహణలో కార్మికులకు ఎలాంటి ఆరోగ్య ముప్పు వాటిల్లకుండా ఉండేం దుకు మున్సిపల్ శాఖ ఆధ్వ ర్యంలో వారికి అవసరమైన రక్షణ పరికరాలను అందజే శారు.పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో పట్టణంలో పనిచేస్తున్న మొత్తం 53 మంది పారిశుద్ధ్య కార్మికు లకు సేఫ్టీ కిట్లు,యూనిఫార్మ్‌ల ను మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి ఘనంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, పట్టణ పరిశుభ్రత కోసం పారిశు ద్ధ్య కార్మికులు ప్రతిరోజూ నిరం తరం శ్రమిస్తున్నారని కొనియా డారు.కార్మికుల సంక్షేమం,భద్ర తకు తమ పాలకవర్గం ఎప్పు డూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. కార్మికులు విధి నిర్వహణ సమయంలో తప్పని సరిగా ఈ రక్షణ పరికరాలను వినియోగించుకుంటూ,సురక్షి తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. శ్రీని వాస్,మేనేజర్ గంగాధర్, శాని టరీ ఇన్స్పెక్టర్ గంగాధర్,ము న్సి పల్ సిబ్బంది, కౌన్సిలర్లు జంజీరికని సువర్ణ, కొమురెల్లి పవన్ కుమార్, చుక్క సంధ్య, ముదుసుల ప్రశాంత్, కో–ఆప్షన్ సభ్యులు ఎస్ కె.శౌకత్, గరిగె అరుణ తదితరులు పాల్గొన్నా రు.

పేదరికం నుంచి ఇండియన్ బ్యాంక్ హెచ్‌ఆర్ మేనేజర్గా... కమలాపూర్ యువకుడు తోట పవన్ విజయం

ధర్మపురి,అక్టోబర్30(వుదయం ప్రతి నిధి):

ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొం టూ,పట్టుదలతో శ్రమిస్తే ఏ లక్ష్యమైనా సాధించవచ్చని ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన తోట పవన్ నిరూపించారు.ఇండియన్ బ్యాంక్ స్పెషలిస్ట్ ఆఫీసర్ నియామక ఫలితాల్లో ఆయన హెచ్‌ఆర్ మేనేజ ర్‌గా ఎంపిక య్యారు.వ్యవసాయ కుటుంబానికి చెందిన రాజ్యలక్ష్మి , శంకరయ్య దంపతుల కుమారుడైన పవన్ 7వ తరగతిలో ఉండగానే తం డ్రిని కోల్పోయారు.ఈ క్లిష్ట సమయం లో ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా హైదరాబా ద్‌లోని ఎన్టీఆర్ మోడల్ స్కూల్‌లో ఉచిత విద్యన భ్యసించిన ఆయన, అనంతరం సీవీఆర్ కళాశాలలో బీటెక్ పూర్తి చేశారు.క్యాంపస్ ప్లేస్ మెంట్‌లో టీసీఎస్‌లో ఇంజినీర్‌గా ఉద్యోగం సాధించినప్పటికీ, ఉన్నత లక్ష్యంతో ఉస్మా నియా విశ్వవిద్యాలయంలో ఎంబీఏ పూర్తి చేశారు. ఉ ద్యోగ ం చేస్తూనే రాత్రి వేళల్లో పడిన కష్టానికి తగిన ఫలితంగా నేడు ఇండియన్ బ్యాంక్‌లో హెచ్‌ఆర్ మేనేజర్ కొలువు సాధించారు.తల్లి త్యాగం,మేనమామ అప్పల నారాయణ మార్గదర్శకత్వం తన విజయంలో కీలకమని పవన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయనను గ్రామస్థులు,బంధుమిత్రులు అభినందిం చారు.

పాస్‌పోర్ట్ పోయింది..

ధర్మపురి మండలం కమలాపూ ర్ గ్రామానికి చెందిన తోడేటి శ్రీధర్,S/O లక్ష్మణ్ ,H-No 2-16/1 కు చెందిన పాస్‌పోర్ట్ నంబర్: S1093366 ఈ నెల 30-10-2026న కమలా పూర్ నుంచి ధర్మపురికి వస్తుండగా మార్గమధ్యంలో పోయింది. ఎవరికైనా పాస్‌పోర్ట్ దొరికితే 7729019801 నంబర్‌కు సమాచారం అందించాలని శ్రీధర్ కోరారు. పాస్‌పోర్ట్ అందిం చిన వారికి తగిన పారితోషకం ఇస్తామని తెలిపారు.

బీసీ అసోసియేషన్ పెద్దపల్లి సర్కిల్ లైజన్ ఆఫీసర్‌గా సామల సత్యనారాయణ - ఘన సన్మానం

మంథని, అక్టోబర్ 30: వుదయం ప్రతినిధి

బీసీ అసోసియేషన్ పెద్దపల్లి సర్కిల్ లైజన్ ఆఫీసర్‌గా నియమితులైన సామల సత్యనారాయణను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సామల సత్యనారాయణ మర్యాదపూర్వకంగా మంథని డివిజన్ డీఈఈ ఆపరేషన్స్ శ్రీ ప్రభాకర్‌ను కలిశారు. నూతన బాధ్యతలు చేపట్టినందుకు ప్రభాకర్ ఆయనను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఏ ఓ తిరుపతయ్య, ఏడీఈ ఆపరేషన్స్ మంథని రమేష్, గోదావరిఖని ఏడీఈ ఆపరేషన్స్ శ్రీనివాస్, సబ్ ఇంజనీర్లు రాజశేఖర్, కార్తీక్, ఏఈలు, బీసీ అసోసియేషన్ నాయకులు, పలువురు పెద్దలు పాల్గొని సామల సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా చేపట్టిన లైజన్ ఆఫీసర్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ బీసీ సంఘం అభివృద్ధికి, బీసీ వర్గాల సంక్షేమానికి విశేష కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

వికృత ఆకారంలో స్కూల్ బ్యాగుల అలంకరణ

- 1930 ఆకారంలో స్కూల్ బ్యాగులు
- సైబర్ నేరాలపై విద్యార్థుల వినూత్న అవగాహన
- పీఎంశ్రీ పాఠశాలలో సైబర్ క్రైమ్‌పై ప్రత్యేక కార్యక్రమం

కోరుట్ల అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)

నేషనల్ సైబర్ సెక్యూరిటీ అవేర్‌నెస్ మంత్ సందర్భంగా కోరుట్ల పట్టణ పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వినూత్న రీతిలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు తమ స్కూల్ బ్యాగులను నేలపై 1930 ఆకారంలో అమర్చి సైబర్ నేరాల పట్ల ప్రజలకు తోటి విద్యార్థులకు అవగాహన కల్పించారు సైబర్ మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఈ కార్యక్రమం ద్వారా సందేశాన్ని అందించారు ఈ కార్యక్రమానికి సైబర్ అంబాసిడర్ చంద నాగరాజు ఆర్ట్ టీచర్ పిస్కా వేణు కే శ్రీనివాస్ తదితరులు మార్గదర్శనం చేస్తూ విద్యార్థులను ప్రోత్సహించారు విద్యార్థులు వినూత్నంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు చావ్లా లక్ష్మీనారాయణ అభినందించారు సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సందేశాన్ని అందించారు